అగ్గునబ్రాండ్‌శిలాజిత్
శీఘ్ర వాతము, లదితర శారీరక మానసికవ్యాధుల కన్నిటికీ సాటి లేని చికిత్స. ఒక తులం ప్యాకెట్లలో అందంగా ప్యాకింగు చేయబడినది. 2 (2-28)
మిత్ర అండ్ కో లిమిటెడ్.,
అమృతసర్ (పంజాబ్).

ఆంధ్రపత్రిక.

మద్రాసు రేసులు
1945-46
డిశంబరు మీటింగు
22-12-45 శనివారము
పర్లాకిమిడి కప్
నైజాముస్సు కప్

The Andhra Patrika, Madras. | Regd. No. 1118. | Vol 32. | TUESDAY. 18th December, 1945. | No. 216. | వెల ఒకఅణా | Founder : K. Nageswara Rao

కలకత్తా సంప్రతింపులలో 'రాజీ' ప్రసక్తి లేదు

పరిషియాలో విషమ పరిస్థితులు

అజెర్బయిజాన్‌లో స్వతంత్ర ప్రభుత్వస్థాపన

క్రాంతికారులు టాబ్రిజ్ పరిసరములలో 40 పట్నాల నాక్రమించారు

మాస్కో, డిసెంబరు 16: ఉత్తర పరిషియా రాష్ట్రం అజర్బయిజాన్‌లో స్వతంత్రప్రభుత్వం ఏర్పడినట్లు మాస్కో రేడియో ప్రకటించింది ఈ రాష్ట్రి రాజధాని నగరం టాబ్రిజ్‌ను సంరక్షిస్తున్న పెహరాన్ ప్రభుత్వసేనలు లొంగిపోవడముతో అజెర్బయిజాన్ పార్లమెంటు ప్రజాస్వామికపక్ష నాయకులను ప్రభుత్వము నేర్పాటుచేయవలసిందిగా ఆదేశించింది. కొత్తగా ఏర్పడిన రాష్ట్రిప్రభుత్వ అధ్యక్షులు జఫర్ పిషెవానీ 11 మందిగల మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసినారు.

టాబ్రిజ్‌లోని పెహరాన్ ప్రభుత్వ సేనలు డెమొక్రాటిక్ పక్ష గెరిల్లాదళాలకు లొంగిపోయినట్లు పర్షియా సైనిక కార్యాలయ ప్రకటన అంగీకరించింది.

పర్షియన్ అజర్బయిజాన్‌లో స్వతంత్రప్రభుత్వం ఏర్పడినందుగురించి బ్రిటిషు విదేశాంగమంత్రి బెవిన్ పెహరాన్‌లోని బ్రిటిషు రాయబారి బులార్డ్‌తో చర్చించినట్లు రాయిటర్ విలేఖరి తెలుపుతూ ఉన్నాడు.

అమెరికా కార్యదర్శి జేమ్స్ బిర్నెస్ కూడా పర్షియా పరిస్థితులను వివరంగా తెలుసుకుంటూ ఉన్నాడు.

ఇరువురు మంత్రులు పర్షియా పరిస్థితికి సంబంధించిన యావత్తు వివరములను ఎప్పటికప్పుడూ తెలుసుకుంటున్నారు. అజెర్బయిజాన్‌లో స్వతంత్ర జాతీయ ప్రభుత్వస్థాపనకు సంబంధించి రమ్యన్ పత్రికలు ప్రకటించిన వార్తలన్నింటినీ ఇద్దరు మంత్రులూ శ్రద్ధగా చూస్తున్నారు.

గత శుక్రవారం సోవియటు ప్రభుత్వ పత్రిక ప్రావ్‌డాలో పర్షియాలో విదేశీ సేనల ఏర్పాటును గురించి డేవిడ్ జాస్లవిస్కీ ఒకవ్యాసం వ్రాసాడు. ఇదిచాలా ప్రధానమైన వ్యాసంగా ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు. ఈ వ్యాసంలో బ్రిటిషు, అమెరికన్ సేనలను గురించి ప్రత్యేకంగా వ్రాయబడిందికూడా. అందుచేత బెవిన్, బిర్నెస్‌లు ఈవ్యాసాన్ని ప్రత్యేక శ్రద్ధతో పరిశీలిస్తున్నారు.

అజెర్బయిజాన్ డెమొక్రాటిక్ సేనలు టాబ్రిజ్ పరిసరములోని దాదాపు నలభై నగరములను పట్టుకున్నట్లు మాస్కో రేడియో ఒకటాబ్రిజ్ వార్తను ప్రసారం చేసింది.

టాబ్రిజ్‌కు 75 మైళ్లు నైరుతి దిక్కుగాఉన్న కిర్‌మాన్ 3000 డెమొక్రాటిక్ సైనికులు చుట్టుముట్టినట్లు పెహరాన్ ప్రభుత్వానికి చెందిన ఒక ఉన్నతోద్యోగి తెలిపాడు.

పర్షియా సమస్యపవిదేశాంగ మంత్రుల సభ చర్చించడం ప్రారంభించే సరికి అజెర్బయిజాన్‌లోని అన్నిప్రభుత్వ సంస్థలు డెమొక్రాటిక్ పక్షం హస్తగతం కాగలవు. అప్పటికి అజెర్బయిజాన్ సర్వస్వతంత్ర రాష్ట్రంగా ఏర్పడుతుంది. అసలీ తిరుగుబాటు ఉద్యమం అజర్బయిజాన్‌తో ఆగేటట్లుగా కూడా కన్పించడం లేదు. పర్షియాలోని ఇతర రాష్ట్రాలకున్నూ ఈవిప్లవం వ్యాపింపనున్నదని అజెర్బయిజాన్ నాయకులు ప్రకటిస్తున్నారు.

జెన్వెంటనే పర్షియానుంచి విదేశీసేనల ఉపసంహారం గురించి మాస్కో సభలో అంగీకారం కుదరకపోతే పెహరాన్ వ్యవహారం ముగిసిపోయినట్లే భావించవలసి వస్తుంది.

అజెర్బయిజాన్‌ను గురించి గ్లోబ్ విలేఖరి ఈక్రింది వివరాలను తెలుపుతూ ఉన్నాడు: క్రాంతి కారులు తమ స్వంత ప్రభుత్వమును ఏర్పాటు చేసినారు. 150,000 వోటరులు 101 ప్రతినిధులను యెన్నుకున్నారు. వీరే అజెర్బయిజాన్ జాతీయ పార్లమెంటు సభ్యులు. యుద్ధ, విదేశాంగ వ్యవహారాల శాఖలను మినహాయించి మిగిలిన వాటన్నింటికీ మంత్రులను నియమించారు.

2 వ పేజీ చూడుడు

నేతాజీ యింకను బ్రతికియున్నాడు?

విడుదలయైన భా. జా. సైనికుల నమ్మకము

కాన్పూరు, డిసెంబరు 16 : "నేతాజీ సుభాష్‌చంద్రబోసు యింకను జీవించియున్నాడను నమ్మకము మాకు గూడ కలదు" అని భా. జాతీయ సైనికులుగా నుండి యిటీవల విడుదలయైన శ్రీ శ్యామసుందర్ లాల్ గారును, ఇంకా యిద్దరును అసోసియేటెడ్ ప్రెస్ ప్రతినిధితో చెప్పిరి. కఠోరమగు నియమనిగ్రహములతో నేతాజీ తన జీవితమును గడుపుచుండెను. చాలా కాలము ఆయన చదువుచుండెను. దాదాపు ఒక గంట నేపు మాత్రమే ఆయన నిద్రించుచుండెను. ఆ గంటనేపు రాత్రి పూటనే పరుండవలెనను నియమము లేకుండెను. సైనికులుగూడ అత్యంత నియమ నిగ్రహములతో జీవితము నెరపుచుండిరి. అని వారు చెప్పిరి. అ. ప్రె.

మహాత్మునితో సర్ రాధాకృష్ణన్ సంభాషణ

కలకత్తా, డిసెంబరు 16 సర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారు నేడు మహాత్ముని సందర్శించి వారితో అరగంటసేపు మాటలాడిరి.

'అప్పు విషయంలో అందరూ ఒకటే'

వాషింగ్టన్ పోస్టు సంపాదకీయం

వాషింగ్టన్, డిసెంబరు 16 : అప్పు ఒప్పందంలోని మరతులు బ్రిటన్‌లో ఉన్నది కార్మికప్రభుత్వమూ టోరీప్రభుత్వమూ అనేవిషయం పురస్కరించుకొని నిర్ణయించినవి కావని నేడు 'వాషింగ్టన్ పోస్టు' సంపాదకీయంలో వ్రాసింది.

"దేశంలో కన్సర్వేటివ్ సంకీర్ణ ప్రభుత్వముండినట్లయితే బేరం ఇంతకంటె లాభసాటిగా కుదిరేదని చర్చిల్ అన్నాడు; ఇది శుద్ధ పొరపాటు. ఎమెరికా ఈ తరుణంలో ఇంగ్లాండుకు అప్పివ్వకుండా ఊరకున్నట్లయితే, అనతి కాలంలోనే ప్రస్తుత ప్రభుత్వం పడిపోయి ఉండేది."

ఆం. రా. కాం. కమిటీ

రహస్య సమావేశం

మద్రాసు, డిసెంబర్ 17 : ఆంధ్ర రాష్ట్రి కాంగ్రెసు సంఘమువారు డిసెంబరు 19 వ తారీఖున రాజమండ్రిలో రహస్యసమావేశం జరుపుతారని ప్రకటింపబడినది.

ఆజాద్ స్పష్టీకరణ

ఖైదీల విడుదల గురించి నాయకులు బేరాలుచేయలేదని ఘోష్ ప్రకటన

కలకత్తా, డిసెంబర్ 16 : "కాంగ్రెస్ నాయకులకూ, ప్రభుత్వప్రతినిధులకూ ఇటీవల జరిగిన సంప్రతింపులలో 'పరిష్కారం' 'రాజీ,' అని అనతగ్గవాటి ప్రసక్తి ఏమీలేదు" అని రాష్ట్రపతి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఇండియా యునైటెడ్ ప్రెస్ ప్రత్యేకవిలేరితో మాట్లాడుతూ అన్నారు.

బెంగాల్ గవర్నర్‌తో ఇటీవల తాము జరిపిన సంప్రతింపుల సందర్భంలో కాంగ్రెస్ నాయకులూ, వైస్రాయితో తాను మాట్లాడిన సందర్భంలో గాంధీజీ, కాంగ్రెస్ ఇంతలో ఉద్యమం తలపెట్టం లేదని, ప్రభుత్వానికి హామీ ఇచ్చినట్లు ప్రకటితమైన వార్తలను పురస్కరించుకొని రాష్ట్రపతి ఈ మాటలన్నారు.

పత్రికలలో పడే ఊహాగానాలను ప్రజలు లెక్కచేయరాదనీ, కాంగ్రెస్ తరఫున అధికారరీత్యా జరిగిన ప్రకటనమీద ఆధారపడి తప్ప ప్రజలు అన్యత్రా ఎటువంటి నిర్ణయాలకూ రాకూడదనీ, ఎట్టి అభిప్రాయాలూ ఏర్పరచుకోరాదనీ రాష్ట్రపతి విజ్ఞప్తి చేస్తున్నారు.

'అది తప్పకవార్త. అలాంటి హామీ ఇవ్వబడిందనిగానీ, కాంగ్రెసువారు ఎవరైనా అట్టి హామీ ఇవ్వగల అవకాశం ఉందనిగానీ నేను నమ్మను' అని వర్కింగు కమిటీ సభ్యుడు డాక్టరు ప్రఫుల్లచంద్ర ఘోష్ అన్నాడు.

కాంగ్రెసు నాయకులు తమ 'ఉద్దేశాల విషయమై ముందు అట్టి హామీ ఇచ్చి, తరువాత రాజకీయ ఖైదీల విడుదల కోరి వుంటారా అని అడగగా, కాంగ్రెస్‌కు చెందినవారు ఎవ్వరైనాసరే అట్లాంటిబేరాలు చేస్తారనేది తాను ఊహింపనైనా లేని విషయమని ఘోష్ అన్నాడు. 'కాంగ్రెస్ అట్లా ఒప్పందానికి ఒడబడిందని సూచించడం తప్పుమచపని. రాజకీయ ఖైదీలను విడుదల చేయడం న్యాయం, సబబూ అనే ఉద్దేశంతో వారి విడుదలకోసం కాంగ్రెస్ ఒత్తిడిచేస్తోంది' అని ఘోష్ అన్నాడు.

ప్రభుత్వం తరఫున నెల్లడించబడిన భయాన్ని తొలగించేందుకే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అహింసా విధానంలో తన విశ్వాసాన్ని పునరుద్ఘాటించిందన్న సూచనను ఖండిస్తూ ఘోష్ ఇట్లా అన్నాడు: కాంగ్రెస్ వ్యవస్థ యోగక్షేమాలను దృష్టిలో ఉంచుకొనే మేము మీ తీర్మానం చేశాం. ఈ తీర్మానాన్ని, కాంగ్రెస్ నాయకులు ఇటీవల బెంగాల్ గవర్నర్‌తో సంప్రతించడానికీ ఏమీ సంబంధంలేదు. అహింస ద్వారానే కాంగ్రెస్ సంస్థ బలపత్తిరమౌతుంది. అందుకనే మేము దానికే కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటించాం.

బ్రిటనులో ఫాసిస్టులు

లండను, డిశంబరు 16:బ్రిటిషు ఫాసిస్టు యూనియను మాజీ నాయకుడు సర్ ఆస్వాల్డుమోస్లే నిన్నరాత్రి లండనులో ఫాసిస్టు యూనిఫారములు ధరించిన స్త్రీలు పురుషులు వెయ్యిమందికి పైగా ఫాసిస్టు పద్ధతిని చేతులు ఎత్తి జోహారు లిచ్చారు. తమపార్టీ మాజీ నాయకుని సన్మానించుటకు జరిగినసభలో వారు పైవిధంగా ప్రణామం చేశారు. ఫాసిస్టులు తమకు పట్టిన దుర్గతి ఎన్నడు మరువజాలరనియు ఆ విషయమున తమ శత్రువులుకూడా సురవకుండునట్లు చేయగలరనియు సర్ ఆస్వాల్డుగారు సభలో చెప్పారు. (రాయిటరు.)

గాంధిజీలో రైతాంగం విశ్వాసం

మిస్ మీరాబెన్ పర్యటనానుభవములు

కాంగ్రెసువాదుల నైతికబాధ్యత వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 14. "సుస్థిరమును, ప్రశాంతసంఘీభావమును అగు హిమాలయ పర్వతములో నివసించు వీదరయితు మానసమునందు గాంధిమహాత్ముని దివ్యనామము ప్రధాన తమమైన స్థానము వలంకరించుచున్నది. ఇచ్చటి రయితులకు రాజకీయముల విషయమై యేమియు తెలియదు. బాహ్యప్రపంచము విషయమై వారెమియు యెరుగరు కాని భగవంతుడిచ్చిన సహజజ్ఞానమువల్ల తమకష్టసుఖములే తన కష్టసుఖములుగా భావించునట్టియు, తమకొరకే జీవించునట్టియు, వెలిబుచ్చబడని తమ అవసరములను దుఃఖములను తెలిసికొనునట్టి గాంధిమహాత్ముని ఒక వ్యక్తి యున్నాడని వారందరు యెరుగుదురు.' అని హిమాలయమునందలి యేదో ఒక ప్రదేశమునుండి డిసెంబరు 5 తేదీన మీరాబెన్ కస్సీ యునైటెడ్ ప్రెస్ వారికి వ్రాసిన లేఖలో కలదు.

ఆమె లేఖ ఈ క్రిందివిధముగానున్నది. కొన్నాళ్ల క్రిందట నేను హిమాలయములలో నీలకంఠమహాదేవుని దేవాలయమునకు యెగువ, దూరముగా నున్న ఒక లోయలో సంచరించుచుంటిని. అప్పుడు ఒకవీదరైతు నన్నుపిలిచి, 'నీవెచ్చట నుండివచ్చితివి' అని ప్రశ్నించెను. తరువాత అతడు వేగిరపాటు, ఆందోళన ప్రకటించుచు 'అమ్మా కాంగ్రెసు గెలుచునా?' అని అడిగెను. కాంగ్రెసు తప్పక గెలుచునని నే నంటిని, అతడు చేతులు తోడించి, పొప్పురీతి నయనములతో ఒక్క నిమిషమువరకు మాట్లాడజాలక పోయెను. అంతట అతడు దీర్ఘమగు నిట్టూర్పు విడిచి 'మహాత్ముడు జయింప బోవుచున్నాడు. భగవంతునకనేక ధన్యవాదము లర్పింపవలసియున్నది' అనెను.

విద్యా విహీనుడును, నిరాడంబరుడును, గర్భదరిద్రుడును, నోరు లేని కోటాను కోట్ల భ్రాంత ప్రజల రక్షమునకు చెందినవాడును అగు ఆతడచ్చట నిలిచి యుండగా నేను ఆలోచనలో మునిగితిని. ఆతని దృష్టిలో కాంగ్రెసే గాంధిమహాత్ముడు; మహాత్ముడే కాంగ్రెసు. రాజకీయముల విషయమై ఆతని కేమియు తెలియదు, బాహ్యప్రపంచము విషయమై ఆతని కేమియు తెలియదు, కాని భగవంతుడిచ్చిన సహజజ్ఞానమువల్ల తమ కష్టసుఖములనే తన కష్టసుఖములుగా నెంచునట్టియు, తమకొరకే జీవించునట్టియు, వెలిబుచ్చబడని తమ అవసరములను దుఃఖములను తెలిసికొనునట్టి గాంధిమహాత్మునిని ఒక వ్యక్తి యున్నాడని వారందరు యెరుగుదురు.

(2 వ పేజీ చూడుడు)

విదేశాంగమంత్రుల సమావేశం

ఆదిలోనే పర్షియాగురించి చర్చ జరిగే సూచన

మాస్కో, డిసెంబరు 16: రష్యా, బ్రిటన్, అమెరికా విదేశాంగమంత్రుల సమావేశం ఇవాళరాత్రి పావు తక్కువ ఎనిమిది గంటలకు ఇక్కడ ప్రారంభం అయింది.

సమావేశారంభానికి ముందు బ్రిటిషు విదేశాంగమంత్రి బెవిన్ మెహరాక్‌లోని బ్రిటిషురాయబారి సర్ రీజినాల్డ్ బుల్లార్డ్‌ను కలుసుకొని పర్షియా పరిస్థితులనుగురించి మాట్లాడినాడు. బ్రిటిష్ విదేశాంగమంత్రికి పర్షియా వ్యవహారాలను వివరంగా నివేదించడానికే బుల్లార్డ్ మాస్కోవచ్చినాడు.

నేటి సమావేశం కేవలం లాంఛన మాత్రమేనని చెప్పవచ్చు. సమస్యలమీద చర్చలు ప్రారంభం కాలేదు. ముందుసమావేశాల కార్యక్రమం, ఇతర టెక్నికల్ విషయములను మాత్రమే నేటి సమావేశములో చర్చిస్తారు.

అమెరికా ప్రభుత్వ కార్యదర్శి జేమ్స్ బిర్నెస్ నిన్నను మాలటాఫ్, బెవిన్‌లతో ఇష్టాగోష్ఠిజరిపి సాయంత్రం రెడ్ స్క్వేర్‌కు వెళ్లి లెనిన్ సమాధిచూచి వచ్చారు. తరువాత అమెరికా రాయబారి అవిరిల్ హారిమన్ మకాంలో ఒక అమెరికా ఫిలిమును చూచారు.

బ్రిటిష్ విదేశాంగమంత్రి ఆగమనానికి సోవియటు పత్రికలన్నీ ప్రాముఖ్యంఇచ్చి ప్రకటించినవి. ఆయన మాస్కోలో విమానం దిగినదగ్గఱనే ఇచ్చిన సందేశం పూర్తి పాఠాన్నికూడా ప్రకటించారు. మాస్కోసంప్రతింపులలో బ్రిటన్ రష్యాలు సన్నిహితంగా ప్రవర్తించగలవని తా నాశించుచున్నట్లు ఈ సందేశములో బెవిన్ తెలిపాడు.

బిర్నెస్ బెవిన్‌లు ఇద్దరూ పత్రికా విలేఖరులకు ఒక హెచ్చరిక చేసారు. సమావేశ గమనం గురించి వార్తలు ఆటే విడుదలచేయబడవని చెప్పినారు. ఈసమావేశాలు కేవలం వార్తాపత్రికల శ్రద్ధికలు మాత్రమే కావని బెవిన్ ప్రకటించినాడు.

జావాకు అదనపు బ్రిటిష్ సేనలు

మిత్రసేనలు మరోగ్రామాన్ని నాశనం చేసారు

లండన్, డిసెంబర్ 16: జావాలో మరికొన్ని బ్రిటిషు అదనపుసేనలు దిగినట్లు ఇవ్వాళ మెల్‌బోరన్ రేడియోలో చెప్పారు. మిత్రసేనలు మరొక గ్రామాన్ని నాశనంచేశాయి. బటేవియాకు 40 మైళ్ళ దూరంలోఉన్న బూటెన్‌జార్గులో మిత్రసేనలు మిత్రయుద్ధఖైదీల విడుదల కేంద్రాన్ని స్థాపిస్తూండగా, ఆగ్రామస్థులు దొంగచాటు కాల్పులు సాగించినందువల్ల ఆ గ్రామాన్ని నాశనంచేయడం జరిగింది.

బ్రిటిషువారు బూటెన్‌జార్గును ఆక్రమించుకోవడంతోడనే, టెలిఫోన్ తీగలు పనిచేయడం ఆగిపోయింది. కాని, స్థానికాధికారులతో సంప్రతింపులు జరిగిన మీదట టెలిఫోన్లు యథాపూర్వకంగా పని చేయడం మొదలైంది.

మిత్రసేనలూ, ఇండోనీషియా శాంతి రక్షక బలగాలూ చేసిన కృషి ఫలితంగా బాండుంగ్‌లో ప్రశాంతత ఏర్పడింది.

సెమరాంగ్‌లో అతివాదులు హడావిడి చేస్తూనే ఉన్నారు. ఈనగరంలో పడమటి భాగంలో ఒక ప్రదేశాన్నుంచి వారిని వెళ్లగొట్టేందుకు బ్రిటిషు శతఘ్నులూ, తుపాకులూ ఉపయోగించబడినాయి.

అంబరావాలోనుంచి మిత్రయుద్ధఖైదీల విడుదల కేంద్ర ఉద్యోగులనూ, వారికి చెందిన సరుకు సరంజామాలనూ, మిత్రసేనలనూ ఖాళీచేయడమైనది.

తూర్పు ఇండియా దీవులకు దచ్చివారు పంపనున్న 27 పటాలాలకు తోడుగా టాంకులనూ, శతఘ్నులనూకూడా పంపవలసిందని కల్నల్ కౌమియెర్ దచ్చిప్రభుత్వానికి తెలియచేయనున్నాడు. ఇతడు దచ్చి యుద్ధమంత్రివర్గానికి చెందిన ఒక ఉన్నతోద్యోగి. ఇతడు ఈమధ్యనే జావా వచ్చి, పరిస్థితులను పరిశీలించి పోతున్నాడు.

'ఈవెనింగ్ న్యూస్' పత్రికపై నిషేధాస్త్రం

బటేవియాలోని మిత్ర ప్రధానకార్యాలయంవారు 'ఈవెనింగ్ న్యూస్' అనే పేరుతో ఒక పత్రికను ప్రచురిస్తున్నారు.

2 వ పేజీ చూడుడు



కేశకలాపం

ఆ తలకట్టులైనాసరే మీ ముఖ సౌందర్యము యొక్క వృద్ధికు యమలు ఆధారపడియున్నవి. ఆ సౌగంధ తీర్థంపరంగా కేశవర్ధినిచే వృద్ధిచేసికొనుడు.

మంచి తలకట్టులేక హీనముగా నుండుటకంటె వికారకరమైనది మరియొకటి లేదు. నష్టపడకుండ కురులను గట్టిపరచుటలో కేశవర్ధినికన్న వేరొకటి లేదు.

అందరు సుందరులు కాకపోవచ్చును. కాని సుందరకేశీధరము సుందరు పొందవచ్చును. మీరు కేశములు బాగుగా యుండినవాటిని అవులనే గట్టిపరచుకొనుడు. కేశములు తక్కువగా యుండిన కేశవర్ధినిని వాడి వాటిని వృద్ధిపరచుకొనుడు. కేశవర్ధిని కేశవృద్ధికే కాక కేశములకు అందమునిచ్చును.

కేశవర్ధిని

నేడే వాడుడు.

కేశవర్ధిని అ. 12, కేశవర్ధిని పాంపూ అ. 12, కేశవర్ధిని క్రీం అ. 1.
ప్యాకింగు పోస్టేజి అధికము. పత్రికలందు వేయబడ్డ కరపత్రము లేక

సౌత్ యిండియా కెమికల్స్,
168, తిరువేంకటస్వామి రోడ్డు, ఆర్. యస్. పురము-కోయంబత్తూరు.

వేలం ప్రకటన

శాఖపట్నం సబ్ జడ్జివారి కోర్టులో
E. P. 143/1944
(O. S. 51/1940 on the file of Cocanada Sub Court)

ది, డిక్రీహోల్డరు:—
ముత్తా వెంకటేశ్వర్లు సా॥ కాకినాడ.
తివాదులు & జడ్జిమెంటు డెట్టర్లు:—
శ్రీ పేర్ల అన్నపూర్ణమ్మగారు, 2. దారా పురసుందరలింగంగారు, 3. పేర్ల సత్తెయ్య ట్టిగారు, 4. దారా సూర్యప్రకాశరామా పు, పురపు రామకోటిగారు, 5. యీ పాలకృష్ణగారు; 6. యీ వెంకటరత్నం రు, పురపు పెదబుల్లెమ్మగారు భర్త వ ప్రతివాదిగారు. జ్ఞ 6 నరు 'సాకిత్ జయనగరం.
)శాఖపట్నం జిల్లా విజయనగరం
ము ॥ యిలాకా విజయనగరం పేర్లవారి కిధిలో 8-వ వార్డులో యున్న మహాజన బిల్డింగ్స్" అనే పేరు గల, లేటు పేర్ల రామమూర్తిశెట్టిగారి తా॥ ప్రతివాదుల స్వాధీనంలో యున్నటువంటిన్ని 2160 ంబరు కలిగినటువంటి యింటికి హద్దులు :-
1. తూ॥ రోడ్డు, 2. ద॥ రోడ్లు కొంతి రకున్ను గ్రంథి స్వామిగారి తా॥ కొట్లు ంతివరకున్ను, 3. ప॥ నాగులకొండ ంగరయ్యగారి పెంకుటి యిల్లు, నివేశనం గయిరాలు, 4. ఉ॥ రోడ్డు.
ాల్తలు:—తూ॥ ప॥ రమారమి గ 100 లున్ను
ఉ॥ ద॥ రమారమి గ 80 లున్ను,
ఈ హద్దులు మధ్యను మేడ సహితమైన, పెంపుటి యింటియందు 1st floor లో సుమారు 12 గదులున్ను, 2nd floor లో 5 గదులున్ను, యెలక్ట్రిక్ ఫిటింగ్సున్ను, వాటరు పెప్పున్ను, పరువుల శాలలున్ను, మున్నగు నటువంటిన్ని, కాంపౌండు సహితమైన, మహాజన బిల్డింగు 4-1-1946 తేది పగలు 11 గంటలు లగాయతు సాయంత్రము 5 గంటలు వరకు యీ కోర్టులో సెంట్రలు నాజరుగారివద్ద వేలం కాబడును, గాన పలయువారు ఆ నాటికి వచ్చి పాడుకోవలె నని యిందుమూలముగా తెలియచేయడమయి నది. ఇందు విషయమై కావలసిన బోగట్టా యీక్రింది వకీలుగారి ఆఫీసులో తెలుసుకో వచ్చును.
ఈ బిల్డింగుకు అర్థసంవత్సరమునకు రు 231 లు పన్ను అయి యున్నది.
వాదిగారి కిమ్మత్తు రు 30,000
1, 2, 5, 6 ప్రతివాదులు తెలియచేసిన కిమ్మత్తు } రు 1,50,000
జేరు అమీనాగారు వేసిన కిమ్మత్తు రు 32,500
కోర్టువారి పాట ... ... రు 35,000
విశాఖపట్నం 30-11-45. | కొడుకుల అప్పలనరసింహం, బి. ఏ., బి. యల్. వకీలు.

ఎర్రటి క్రొత్తనెత్తురు తూకం హెచ్చించును

మీరు సన్నగాను బలహీనముగాను నీరసముగాను వుండి పాలిపోయి చర్మవ్యాధులతో బాధపడుతున్నట్లయితే మీకు హాలీవుడ్, కాలిఫోర్నియా డాక్టరు కనిపెట్టిన ఔషధము అవసరమై వున్నది. ఈ ఔషధమును సుప్రసిద్ధ సినీనటులకు విధించుటలో యీ డాక్టరు అతిక్రియముగా తూకమును హెచ్చించి, ఎర్రటి క్రొత్తనెత్తురును పొందే మార్గమును కనిపెట్టివున్నాడు. దీని పేరు బ్యూరాయిడ్స్. దీనివల్ల బలమైన నరములు బలిష్టమైన దంతములు మంచి జన సత్వములు పొందవచ్చును. అది తీసుకొనుట గూడ వుల్లాసముగా వుండును. రుచిలేదు కర్పూరంగా వుండును. కొన్ని గంటలలోనే క్రొత్త వుత్సాహమును గలిగించు మందులు పట్టును. ఈ మందు మీకు సరిగా పనిచేయక పోయినట్లయితే, ఖాళీ ప్యాకెటును పంపినయెడల మీ డబ్బును మీకు వాపసుచేసే గ్యారంటీమీద యీ మందు అమ్మబడుచున్నది. నేడు మీ కెమిస్టును బ్యూరాయిడ్సు అడిగి తీసికొని వాడుడు. గ్యారంటీ మీకు రక్షణగా వుండును.

Buroids బరువు హెచ్చుటకు

బ్యూరాయిడ్సు

మోహనకామేశ్వరలేహ్యం

ఇది రక్తవృద్ధినిచేయు విలువ గల వస్తువుంచే తయారు చేసుబడినది. మేహములు, నిస్త్రాణత, నిస్సత్తువు, శుక్లనష్టము, అతిమూత్రము మొదలగు వాటిని అణచింపి, మంచిబలమును వీర్యపటుత్వమును కలిగించుటకో అద్భుతమయినది. అనేక నర్సిపిలు గలవు. 2 రత్తీలు చాలును.
20 లేహముల డబ్బి రు 2/- పోస్టేజి ప్రత్యేకము.
పి. శి. ఏ. అండ్ కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)

సిగరెట్ల యేజన్సీ

మా చౌరసిగరెట్లకు యేజంట్లు కావలెను. ఆకర్షణీయమయిన సరళమగు షరతులు, ప్యాకింగు పోస్టేజికి రు. 0-15-0 ముందుగా పంపినచో శాంపిల్సు పంపబడును.
FEDERAL CIGARETTE CO., LAHORE.

గంటల పంచాంగం

పార్థివ సం॥ మార్గశిర శు। చతుర్దశి
1945 సం॥ డిశం 18 మంగళవారం
మం॥ చ ప 9 44 రో ప 2-18 వర్జ్యం ఉ 6-51 మొ 8-20 కు.
శు। పౌర్ణమి డిశం 19 బుధవారం బు॥ పూ ఉ 7-13 బు॥పాడ్యమి తె 5-10 మృ ప 12-49 వర్జ్యం రా 8-49 మొ 10-20 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ మార్గశిర శు। చతుర్దశి
మంగళవారము

రాష్ట్రకాంగ్రెస్ సంఘ సమావేశము

రేపు 19 వ తేదీన ఆంధ్ర రాష్ట్రకాంగ్రెసు సంఘకార్యవర్గ, సర్వసంఘసమావేశములు రాజమహేంద్రవరమున జరుగనున్నవి. సర్వసమావేశము రహస్యముగ నడుపబడునని ప్రకటింపబడినది. ఈ సమావేశములు అత్యంత ప్రాముఖ్యములైనవగుటచేత, ఎన్ని ఇబ్బందులున్ననూ వాటిని లెక్కచేయక, సభ్యులందరూ హాజరు కావలెనని, రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు హెచ్చరిక చేసిరి. సభ్యులు కానివారు కూడ కొంతమంది ప్రముఖులు కార్యవర్గ సమావేశమునకు ఆహ్వానింపబడిరి. కార్యవర్గ, సర్వసంఘసమావేశములు రెండూకూడ ఒకరోజుననే ముగియవలసి యున్నది. వీటితోబాటు రాష్ట్రపార్లమెంటరీ బోర్డుకూడ సమావేశము కానున్నది. రాష్ట్రశాసనసభలకు నిలువదలచినవారు ఈ నెల 31 వ తేదీవరకూ దరఖాస్తులు పంపుకొనవచ్చునని రాష్ట్రకార్యదర్శి కళా వెంకట్రావుగారు ప్రకటించుటచే అభ్యర్థుల నియామకము ఇపుడు జరుగదు.

కార్యక్రమములో తెలిపిన అంశములే కాక, అనధికారతీర్మానములు కూడ కొన్ని ముఖ్యముగా పార్లమెంటరీబోర్డు నిర్మాణమును గూర్చి సర్వసమావేశములో, రానున్నట్లు తెలియుచున్నది. కార్యవర్గ కార్యక్రమములో పార్లమెంటరీ బోర్డు విస్తరణ జరుగవలెననునది ఒకఅంశముగా నున్నది. ఈ విస్తరణ ఏ సూత్రముల ననుసరించి జరుగవలెనో తెలియచెప్పలేదు. కాని కొందరు కాంగ్రెసు ప్రముఖులు రాష్ట్రాధ్యక్షుడు, రాష్ట్రకార్యదర్శి, కేంద్రపార్లమెంటరీ సభ్యుడూ తప్ప, పార్లమెంటరీ బోర్డులో, రాష్ట్రశాసనసభకు అభ్యర్థులుగా నిలువదలచినవారెవరూ ఉండకూడదని అభిప్రాయపడుచున్నారు. ఈ విధానమును అమలుజరపు వారేడ్డేశముతో ఈ సూచన చేయుచున్నారో అది ఫలించునా అన్నది సందేహము. మీదు మిక్కిలి ప్రస్తుత పార్లమెంటరీబోర్డుమీదనే కాక, దాని నిర్మాణమునకు బాధ్యులైన రాష్ట్రకార్యవర్గముమీద కూడ అవిశ్వాసమును ప్రకటించినట్లగును. రాష్ట్రశాసనసభకు అభ్యర్థులుగా ఉండదలచినవారు పార్లమెంటరీబోర్డులో ఉండకూడదనిన అసలు ఇప్పుడు పార్లమెంటరీ బోర్డు నిర్మాణమే జరుగకూడదు. ఎందువల్లననగా, రాష్ట్రశాసనసభకు నిలువదలచిన వారు 31 డిశంబరు వరకు దరఖాస్తులు పెట్టుకొనవచ్చునని ప్రకటింపబడియున్నది.

శాసన సభాభ్యర్థిత్వము ఆశించిన వారు పార్లమెంటరీ బోర్డులో ఉండకూడదను నిషేధము కేవలము, ఇతరులకు మాత్రమే వర్తించి, రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షునికి, కార్యదర్శికి, సెంట్రలు పార్లమెంటరీ బోర్డు సభ్యునికి వర్తింపకూడదనుటలో గల ఉత్కృష్టభావము గోచరించుటలేదు. ఆ నిషేధము అందరికీ వర్తింపవలసియున్నది. అది కాక కొన్ని సందర్భములలో ఒక నియోజకవర్గమునకు, దరఖాస్తులను పంపుకొన్నవారి సందరినీ వదలి దరఖాస్తులను పంపుకొనని వారిని నిలబెట్టవలసి వచ్చును. అటువంటప్పుడు పార్లమెంటరీ బోర్డులో ఉన్నవారినే కూడ నిలబెట్టవలసియుండును.

అలాగాక, పార్లమెంటరీబోర్డు కేవలము, చిన్నసంఘముగానుండి పనిచేయవలెనని కోరినట్లయితే గాని, లేక దానిలో అన్నిజిల్లాలకు ప్రాతినిధ్యముండవలెనని కోరినట్లయితే గాని, రెండుపద్ధతులను అనుసరించవచ్చును. చిన్నసంస్థగా నుండి, అత్యంత చురుకుగా పనిచేయవలెనని నినబోర్డును రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షునితోను, కార్యదర్శితోను కేంద్రపార్లమెంటరీ బోర్డు సభ్యునితో మాత్రమే నిర్మించవచ్చును. తదితరు లెవ్వరికీ స్థానముండకూడదు. ఇది కార్యకలాప నిర్వహణకు వీలుగానుండుటయేగాక, వారి నాయకత్వములో విశ్వాసమునూ ప్రకటించినట్లవును.

ఒకవేళ ఈ ఏర్పాటు అంగీకారముగాక, పార్లమెంటరీబోర్డు ఎక్కువ ప్రాతినిధ్యము కలిగి ప్రతి జిల్లాకు స్థానముండవలెననిన, ఆ యాజిల్లాల కాంగ్రెసుఅధ్యక్షులను మాత్రం చేర్చుకొనవచ్చును. అప్పుడు ఒకక్రమపద్ధతి ననుసరించి ప్రతి జిల్లాకు ప్రాతినిధ్యముండి, శాసన సభా అభ్యర్థుల నియామకములో స్థానికులకు కూడ మాట యుండును. ఈ రెంటిలో ఏ పద్ధతి అవలంబించినను అభ్యర్థిగా నుండదలచినవారు సభ్యుడుగా నుండకూడదను నిషేధ ముండకూడదు. అదీగాక, రాష్ట్ర పార్లమెంటరీ బోర్డు కేవలము సిఫార్సు అధికారము కలదనియూ, అది ఏర్పడి ఇంకా మూడుమాసములు కూడ గడువలేదనీ గమనింపవలసియున్నది. రేపు రాష్ట్రకాంగ్రెసు సంఘము పార్లమెంటరీబోర్డు విషయమున చేయనున్న నిర్ణయమును అందరు అతి ఉత్సాహముతో ఎదురుచూచుచుందురు.

రైతు, యువజన, మహిళా విద్యార్థి కాంగ్రెసులకు చేయవలసిన సహాయము, వారికి కాంగ్రెసు సంఘాలకు ఉన్న అన్యోన్య సంబంధ నిర్ణయము స్త్రీలశాఖను ఏర్పరచటము మున్నగు విషయములుకూడ నిర్ణయముకానున్నవి. కాంగ్రెసు రాజకీయాదర్శములయెడ సానుభూతి కలిగి, కాంగ్రెసు కార్యక్రమమును సాగించుచున్న విద్యార్థికాంగ్రెస్, రైతుకాంగ్రెస్ సంఘములకు కాంగ్రెసు సంస్థకు గల సంబంధము విస్పష్టము చేయుట ప్రస్తుత మంత అత్యంత మవసరమైన విషయము కాకపోవచ్చును. ఈ రెండు సంస్థలు కాంగ్రెసుయొక్క ప్రచారమును సాగించుచున్నవి. కాని కొన్ని కొన్ని ప్రాంతములలో సంస్థానిర్మాణ, ప్రచార విషయమున కాంగ్రెసువాదులలో అభిప్రాయభేదములు కలిగినట్లు వార్తలు వచ్చుచున్నవి. కాంగ్రెసు ప్రముఖులు కాంగ్రెసువైన కన్న వైతు కాంగ్రెసు, విద్యార్థి కాంగ్రెసు ఎడల ఎక్కువ శ్రద్ధ చూపుచున్నట్లు, ఆ కారణముగ విభేదములకు అవకాశము కలిగినట్లు తెలియుచున్నది. కాబట్టి అట్టి అభిప్రాయ భేదములు తొలగి, ఈ మూడు సంస్థలకుగల పరస్పర సామరస్యము, ఏకాశయము, ప్రత్యేకవ్యక్తిత్వములకు భంగము కలుగకుండ రాష్ట్రకాంగ్రెసు నిర్ణయ మిచ్చునని ఆశించుచున్నాము.

ఈ సమావేశములో కాకపోయినను, మరొక సమావేశములోనైనను రాష్ట్రకాంగ్రెసు కార్యవర్గము ఒక చిన్నకార్యమును చేయవలసియున్నది.

అఖిల భారత కాంగ్రెసుకార్యవర్గమువారు శాస్త్రి ఎన్నికల ప్రణాళికను ప్రకటించియున్నారు. అది అఖిలభారత దృష్టితో రచియింపబడి రాష్ట్రములలో కాంగ్రెసు ప్రభుత్వములు ఏ సూత్రములను, ఏ ఆశయములను దృష్టియందుంచుకొని పరిపాలన చేయునో దానియందు వ్యక్తపరుపబడినది. అంతే కాని ఫలాని రాష్ట్రములో ఈ కార్యక్రమము అవలంబింపబడునని చెప్పి యుండలేదు. అది సాధ్యము కూడ కాదు. కాబట్టి ఆ కార్యక్రమమును తెలియజెప్పుట రాష్ట్రకాంగ్రెసు సంఘముల విధ్యుక్త ధర్మమైయున్నది. అయితే రాష్ట్రకాంగ్రెసు సంఘము వేరే ప్రత్యేకమానిఫెస్టోను ప్రకటించవలెనని సూచన కాదు. అఖిలభారత కాంగ్రెసు కార్యవర్గము ప్రచురించిన దానికి మించి యుండవలెననీ కాదు. దాని పరిమితికి లోనై, అది స్థూలముగా సూచించిన సంస్కరణముల సూత్రములనమలు జరిపిన జనసామాన్యమునకు ఏవిధమైన సదుపాయములు, అభివృద్ధి లభించునో ప్రచురించుట అవసరము. రాష్ట్రకాంగ్రెసు ప్రచారసంఘము. ఈ కార్యమును నిర్వర్తించవచ్చును. ఆవిధముగా ప్రకటించిన కాంగ్రెసు ఆర్థిక ఆశయ ఉత్కృష్టత వెల్లడి అయి, కాంగ్రెసు వ్యతిరేకుల దుష్ప్రచారమునకు ఫలితము లేకుండపోవును.

అదనపుబలాల రాక

1 వ పేజీ తరువాయి

ఈ పత్రిక ఎందుచేతనో మొన్న బుధవారనాడు వెలువడలేదు. పత్రికను నిషేధించారు. గాబోలునన్న భావం వ్యాపించింది. కాని ఇవ్వాళ ఇందుకు సంపాదకీయ సంజాయిషీ వచ్చింది. ఆరోజున ఏకో 'ఇబ్బంది' వచ్చి పత్రిక వెలువడలేదని సంజాయిషీలో ఉన్నది.

అనధికారరీత్యా తెలుస్తున్న దాన్ని బట్టి, ఆరోజున పత్రికలో, లేబర్ పార్టీ సభ్యుడు టాండ్రిజెర్ జావాలో బ్రిటిషు వారి విధానాన్ని విమర్శిస్తూ కామన్స్‌లో చేసిన ప్రసంగం ప్రముఖంగా అచ్చయినదనీ, అందువల్ల పత్రిక వెలువడజేటట్లయితే పైనికులలో కలవరంపుట్టుతుందని ఒక ఉన్నతోద్యోగి అభిప్రాయపడడంవల్ల 3 వేల కాపీలను నిలిపివేశారనీ తెలుస్తున్నది.

ఇది నిజమో అబద్ధమో తెలుపవలెనని అడిగితే పైనచెప్పిన సంజాయిషీకి మించి ఏమీ చెప్పమని అధికారులన్నారు.

మలయాలో కరువుభయం

మలయాలో కరువుభయం ఎక్కువగా ఉన్నదనీ చుట్టుపట్ల దేశాలనుంచి బియ్యం వచ్చే ఏర్పాట్లుచేయడం అగత్యం అనీ, మలయాలోని ఆగ్నేయ ఆసియా అధికారులు బ్రిటిషు మంత్రివర్గానికి కబురుచేసినట్లు 'న్యూస్ ఆఫ్ ది వరల్డ్' పత్రిక ఒక వార్త ప్రకటించింది.

ఆజాద్ హింద్ ఫౌజ్ వీరులకు సన్మానం

ఏలూరుకు 38 మంది రాక

ఏలూరు, డిసెంబరు 14 : కలకత్తా దగ్గిర నీలగంజ్ కాంపు నుండి విడుదలయిన ఆజాద్ హిందూ ఫౌజ్‌కు చెందిన సైనికులు 38 మంది దక్షిణాది నున్నవారి స్వస్థలాలకు పోతూ నిన్న ఇక్కడ దిగారు. స్థానిక కాంగ్రెసుకమిటీ, దాని వివిధ అనుబంధ సంస్థల అధికారులు వారికి స్వాగతం ఇచ్చారు. కాంగ్రెసు కార్యాలయంలోనే బస ఏర్పాటుచేశారు. ఆతిథ్యం ఇచ్చారు.

వీరందరూ, ఆ. హిం. ఫౌజ్‌లో చేరకమునుపు బర్మాలోనూ మలయాలోనూ సివిలియన్లుగా ఉన్నవారేనని గవర్నమెంటు వారు డిటెన్షనులో ఉంచడంలో" సివిలియన్లుగా ఉండి ఫౌజ్‌లో చేరినవారిని బ్రిటిషు సైన్యంలోంచి చేరినవారిలోంచి విడతీసి వేరే ఉంచారు. నీలగంజి క్యాంపులూ యింకా 5 వందలమంది ఉన్నారని వీరు తెల్పారు. ఈ 880 మందిలో ఇద్దరు నాన్ కమిషనులు ఆఫీసర్లుకూడాను. వీరు అందరూ ఇండియా సరిహద్దులలో యుద్ధంచేస్తూండగా, గత ఏప్రిల్‌లో పట్టుబడ్డారని తెలిసింది, కాంపులోకి రాగానే వారి ఆ. హిం. ఫౌజ్ బాడ్జీలు, డ్రెస్సులూ లాక్కొని మరోదుస్తు లిచ్చారుట.

కాంగ్రెస్ మిత్రులు కలుసుకున్నప్పుడు వీరు 'జైహింద్' నినాదంతో నమస్కరించేవారు, వీరిలో ప్రముఖుడొకడు మనలోని నమస్కారపు పద్ధతిగూర్చి ఇలా అన్నాడు, అది హిందువులకు చెందిన నమస్కారపద్ధతియేను. అఖిలభారత జాతికిచెందిన ఈ ఉద్యమంలో అంచలూ 'జైహింద్' నినాదంతోమాత్రమే అభివందనంచేసుకోవాలి, యువజన కాంగ్రెస్ వారూ చేసేత పారిక్రామికులూ వీరికి ఇవాళ అల్పాహారవిందుచేశారు, రాత్రి అల్యూమినియం కార్మికసంఘంవారు వీరికివిందుచేశారు. (స్వ. వి.)

ప్రిన్సు కొనోయి ఆత్మహత్య

మూడుసార్లుజపాను ప్రధాని

టోకియో, డిశంబరు 16 : పెరల్ హార్బరుపై జపానుదాడి జరిగిన కాలానికి మూడుసార్లు జపాను ప్రధానిగా నుండిన ప్రిన్సుఫుమినూరో కోనోయి యుద్ధనేరస్థుడుగా చిక్కడం సహించలేక తన వైభవోపేతమైన భవనంలో విషంపుచ్చుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు.

ఆయన భార్య యీవాళ వేకువఝామున అతని పడకగదికి వెళ్ళగా పడకమీద అతడు పడియుండెను. ప్రక్కన ఒక విషపు సీసా యుండినది.

ఆయన నిన్నరాత్రి తనప్రాణ మిత్రులకు విందు యిచ్చాడు. అప్పుడు కూడా ఆయన మిత్ర అధికారుల వశం కావటానికి సిద్ధంగా నున్నట్లు నూచించాడు గాని యీలా చేస్తానని ఎవరికీ సూచన యివ్వలేదు. రాత్రి 2 గంటలకు అతడు నిద్ర పోవటానికి వెళ్లాడు. ఆత్మహత్య వార్త తెలియగనే అమెరికన్ అధికారులు అచ్చటి విషపు బుడ్డిని తీసుకొని దర్యాప్తు చేయ ప్రారంభించారు. అతడు ఉదయం 5 గంటలకు చనిపోయి యుండవచ్చునని ఎంచబడుచున్నది.

కోనోయి గౌరవనీయమైన కుటుంబానికి చెందినవాడు. ఆయన కార్యదర్శి టి. ఉచిడా అభిప్రాయం తెలుపుతూ యిటీవల ఆయన వైఖరి బట్టి మిత్ర అధికారులకు వశం కాకూడదనే భావం ఆయన మనస్సును వేధించినట్లు తనకు తోచిందని అన్నాడు. జపాను మిత్ర అధికారుల శరణాగతి మరణులను ఒప్పుకోవాలని చక్రవర్తికి సలహాయిచ్చిన కొందరు పెద్ద మనుష్యులలో కోనోయికూడా ఒకడని కొందరు జపానువారు తెలియజేస్తున్నారు. యుద్ధ నేరస్థులని సందేహం కలవారందరిని అరెస్టుచేయుటకు జనరలు మెకార్థరు ఉత్తరవు చేసిన 6 ఆరురోజుల తరువాత కోనోయి ఆ అవమానము సహింపజాలక ఆత్మహత్య చేసుకున్నాడు.

వైనాలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి జరిగిన సంఘటన లన్నిటికి తాను బాధ్యుడైనట్లు కోనోయి ఒక లేఖలో తెలిపాడు. ఆతనికి వయస్సు 54 యేండ్లు.

రాయిటర్.

కోయిచికిడో అరెస్టు

టోకియో డిశంబరు 16 : చక్రవర్తి హిరోహిటోకు అత్యంత ముఖ్యుడును, జపాన్ మంత్రివర్గాల నిర్మాతయునను మార్క్విస్ కొయిచికిడో యీ దినం సుగామో కారాగృహమును సందేహితయున్నతనేరస్థుడుగా ప్రవేశించాడు. ఆయనను అరెస్టుచేయాలని జనరలు మెకార్థరు ఉత్తరవు చేశాడు. రాయిటర్.

తమిళనాడు కాంగ్రెసులో కలతలు

ఇరుపక్షాల వాదప్రతివాదాలు

చెన్నపురి, జనవరి 17: తమిళనాడు కాంగ్రెసు రాజకీయాలలో చెలరేగిన తగవులను విచారించటానికి కాంగ్రెసు కార్యసంఘంవారిచేత నియోగించబడిన కార్యసంఘసభ్యుడు అసఫాలీగారు రేపు సాయంత్రం మద్రాసుకు ఢిల్లీ నుంచి గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెస్‌లో వస్తున్నారు. తమిళనాడు పార్లమెంటరీబోర్డులో ప్రాతినిధ్యం కొన్ని వర్గాలవారికి లేదనన్నీ, రాష్ట్రసంఘంలో ఖాళీలు ఏర్పడినదే మూడు స్థానాలకు తిరుప్పరకుంద్రంలో న్యాయవిరుద్ధంగా కో-ఆప్షన్ చేశారనీ, రాష్ట్రసంఘంలో ఒక బలమైన కక్షను నిర్లక్ష్యంచేసి, ఇప్పటి తమిళరాష్ట్ర అధికారులు కాంగ్రెసు సభ్యులను గూడా తమ పక్షంవారి చేతనే నియోగించారనీ డా॥ రాజన్, ప్రభృతులు కలకత్తా వెళ్లి కార్యసంఘంవారికి విన్నవించారు. దాని మీదట అసఫాలీగారు బయలుదేరి సర్వాధికారాలతో వస్తున్నారు, ఉభయ వాదాలు విని పై అధికారులకు వారి నిఫార్సు ఏమో తెలియచేస్తారు.

ఇప్పటికి రెండుమూడు రోజులుగా మద్రాసులో రాజగోపాలాచారి పార్టీవారు నాడార్ పార్టీవారు తమతమ బలాలను సమీకరించుకుంటున్నారు. పట్నంలో ఏ మూలచూచినా రాజాజీ తగాదా విషయమే ప్రస్తావించబడుతోంది. తమిళరాష్ట్ర కాంగ్రెసు సభ్యులూ, కార్యవర్గసభ్యులూ, వర్కర్లూ 200 మంది మద్రాసు చేరుకున్నారు. వచ్చినవారిలో చాలామంది నిన్నసాయంత్రం కాంగ్రెసు భవన ఆవరణలో సభచేసి ఆగస్టు వీరుల సంస్మరించి, ఆగస్టు ఉద్యమంలో చేరనివారిని గర్హించి, అట్టివారికి వచ్చేశాసనసభ ఎన్నికలలో నీమాత్రమూ స్థానమివ్వరాదని తీవ్రమైన ప్రసంగాలు జరిపి తీర్మానాలు చేశారు. మాకు రాజాజీ నాయకత్వం వద్దు అను కాంగ్రెస్ వర్కర్లు చాలామంది సంతకాలుచేసి ఒక విజ్ఞప్తిపైని అసఫాలీకి సమర్పించనున్నారని తెలుస్తోంది.

1942 నంచీ నేటివరకాక్విట్ ఇండియా తీర్మానానికి వ్యతిరేకంగా రాజగోపాలాచారిగారు యెల్లావర్తించిందీ, అంతాతెలిసిలో ఉండగా మద్రాసు మహాజనసభ హాలులో సభ జరిపి, శాసనసభ్యుల పిలిచి మంత్రివర్గం ఏర్పరుద్దామని ఆయన చేసిన సన్నాహాలను గూర్చి సాక్ష్యమూ, ఋజువూ చూపించదలచారని తెలుస్తోంది. ఉద్యమంలో తాము పాల్గొనకపోవటమే గాకుండా, ఉద్యమ మసేదేలేదనీ జెయిళ్ళకు వెళ్ళి స్వరాజ్యం తెస్తామూ అని ఆయన జెయిలుకు పోయినవారిని అపహేళన చేసినాడని గూడా వారు ఫిర్యాదు చేయనున్నారు.

మళ్లీ రాజగోపాలాచారిగారు వస్తే 42 ఉద్యమం తర్వాత ప్రజల్లో కలిగిన సమైక్యతైక్యం, ఉద్రేకం చమరిపోయి 'మితవాద' భావాలు పెల్లివిరుస్తాయని ఉద్యమంలో పాల్గొన్న నాయకులు అభిప్రాయంగా ఉంది. శ్రీ రాజగోపాలాచారి ఆత్మీయులు మిరహా, తమిళరాష్ట్ర నాయకులు, సేవకులు, బాహుళ్యంగా వారి నాయకత్వానికి వ్యతిరేకంగా ఉన్నారని బాహాటంగా స్పష్టమౌతుంది.

సి. ఆర్. అనుకూలుర అభిప్రాయం

అయితే రాజగోపాలాచారి అనుచరులు తాము రాష్ట్రసంఘంలో మైనారిటీలో ఉన్నామనీ, తమను పూర్తిగా తమిళరాష్ట్రకాంగ్రెసుఅధికారులు సర్వవిషయాలలోనూ త్రోసి రాజంటున్నారని గోలపెడుతున్నారు. 'శిక్షణతోడు' విచేరం గూడా నాయకత్వానికి అవసరమంటున్నారు. రాజగోపాలాచారిగారి సన్నిహిత వర్గాల్లో విచారించగా వారి అభిప్రాయం ఇదిగా చెబుతున్నారు:-"ఏక భాషా రాష్ట్రాల్లో వారికి, మద్రాసువంటి బహుభాషా రాష్ట్రాలవారి బాధలుగాని, ఇబ్బందులుగాని సరిగ్గా, సులభంగా బోధపడవు. అంతవరకూ శాసనసభకు వ్యతిరేకుడుగా ఉండిన రాజగోపాలాచారిగారు సర్దార్ పటేల్లాగా కాంగ్రెసు మంత్రివర్గం ఏర్పడ్డకాలంలో, దూరంగా ఉండక బాధ్యతనలోకి నెత్తిన వేసుకున్నందువల్ల ఈ రాష్ట్రానికి ఇప్పుడు పెద్దదిక్కువచ్చిపడింది. ఏ ఇతర రాష్ట్రంలోనూ ఇట్టి విచిత్రం చూడము. కాంగ్రెసువారు కొద్దికాలం రాజ్యమేలినా అఖండంగా పరిపాలించారు. అప్పుడు తమిళ దేశానికి రాజగోపాలాచారి ప్రధానిగా ఉన్నాడు కాబట్టి ఈ సారి ఆంధ్రులు తమకు ప్రధానిపదవి కావాలని కుతూహలపడుకున్నారు.

"అయితే రాజగోపాలాచారి ప్రతికూలురు అవలంబిస్తున్న మార్గాలు చూస్తే తమిళరాష్ట్రం నాయకత్వ రహితమైపోయేట్లు ఉంది. ఇది తమిళరాష్ట్రానికేగాక యావత్తు చెన్నరాష్ట్రానికి గూడా ఖేదకారణము. తమతమ మనోరథాలు, ఈడేర్చుకోవటానికీ, ఉద్దేశ్యాలు సాధించుకోవటానికీ, ఎవరికి అనుకూలమైనదానిని దాన్ని వారు లేవనెత్తుతున్నారు. రాజగోపాలాచారి 1942 లో ముస్లిం లీగు పాకిస్తాన్ ఇస్తానన్న అపరాధం చేశాడని ఆయన ప్రతికూలురు ఆ అయుధంతో ఆయన్ను నెట్టివేయ చూస్తున్నారు. 'క్విట్ ఇండియా' నెదిర్చి మారుడై నిలవాలన్న కారణాన తమిళరాష్ట్రంలో ఆయన ఆక్రమిస్తున్న ఆగ్రస్థానాన్నుంచి పడద్రోద్దామని యత్నిస్తున్నారు.

రాజకీయ హోదాలకు ఆగస్టు వీరచిహ్నాలాంధరములే తగిన అర్హతలనీ, చెప్పడం ప్రతివారికీ పరిపాటి అయింది. ఇది సరియైన పద్ధతికాదని చెప్పవచ్చుగాని, ఉద్రేకం బ్రహ్మాండమై చెలరేగుతున్నప్పుడు ఎదిరివాదము వినేవారుండరు. నేను ఆగస్టు యోధుణ్ణి. నాకు రాజకీయ హోదానిస్వీకరణ తమ వీరత్వాన్ని అధికారపదవికి వినియోగించుకో చూస్తున్నారు. ఇది ఒక విధంగా సబబైతే కావచ్చు. అవి వేకువను ఆవాటలతో వెంట తీసుకుపోవచ్చు. అయితే ఈప్రవాహంలో తటస్థంగా ఉండే వారెయెక్కువగా ఉంటారు. అందువల్ల అసఫాలీగారు స్థానిక కాంగ్రెసుసంఘంవారికి ఇచ్చే హితవుకూడా పాటించాలి. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పాలి. ఇదీ రాజాగోపాలాచారిగారి వర్గాలవారు చెబుతూన్నది.

రాసంఘాన్ని రద్దుచేసినా చేయండి గాని 'క్విట్ ఇండియా' నినాద వ్యతిరేకులనుమాత్రము మేము సైరించేదిలేదని రాజగోపాలాచారిగారి ప్రతికూలురు ఘంటాపథంగా చాటుతున్నారు.

అసఫాలీగారు చేసేనిర్ణయంపై తమిళరాష్ట్ర నాయకత్వ, భవిష్యత్తు లేగాక యావత్తు చెన్నరాష్ట్ర నాయకత్వము, భవిష్యత్తు ఆధారపడి ఉన్నయి. వచ్చేవారంలో జరగబోయే సంఘటనలతో చెన్నరాష్ట్ర భవిష్యత్ చరిత్ర చాలావరకు రూపు చెందవలసియుంటుంది.

అసఫాలి రాక

మద్రాసు, డిసెంబరు 17 : తాను నిన్న గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెసులో ఢిల్లీనుండి మద్రాసుకు బయలుదేరెనని తెలియజేయుచు అసఫాలీగారు తమిళనాడు కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ కామరాజనాడార్ గారికి తంతివార్త పంపియున్నారు. అసఫాలీగారు 18 వ సాయంత్రము మద్రాసు చేరెదరు. (అ. ప్రే.)

"నేను రాజకీయ పరిస్థితిని గమనించి తగిన నిర్ణయం తీసుకుంటాను. ఇప్పుడు నేను ఏ పక్షమూ వహించి మాట్లాడ దలచుకోలేదు. నేను ఏ పక్షపాతమూ లేకుండా ఈ సమస్యను పరిశీలించి, ఎవరి వాదనలు సరియైనవో వారికి నా మద్దతు ఇస్తాను

డా॥ డబ్లిపు. సి. రాయ్సు
రాయ పిల్లి
పిల్చి మొదలైన మెడదుజబ్బులకు
(రిజిస్టర్డు)
మీ కెమిస్టు దగ్గరు లేదా మాకు వ్రాయుడు:
S. C. ROY & CO.,
167-3, Cornwallis St., Calcutta

పలకలు బలపములు
నాణ్యమైన పలకలు, బలపములకు. మీ అర్డర్లను మాకు పంపుడు. మార్కాపూర్ స్లేట్ మాన్యుఫాక్చరర్సు అసోసియేషన్ (రిజిస్టర్డు) మార్కాపురం.
Tel: address "Industries"

ఆటోమాటిక్ పిస్టల్ (ఆత్మరక్షణకు)


ఒకసారి ఆరు గుండ్లను పేల్చును. దొంగలు, క్రూర మృగములు, దూరి నుండి కప్పియుకొన వచ్చును. లైసెన్సు అవసరంలేదు. గుండ్లకో ఖరీదు రు 8 లు. మంచిరకము రు 12/- పోస్టేజి ప్యాకింగు రు. 1/4/-. వ్రతి ఆర్డరుతోను ఒక బొమ్మ చేలగడియారం ఉచితం. డాబులు యింగ్లీషులో వ్రాయుడు.
CALCUTTA WATCH CO. (Sec 396A)
Post Box No. 12203 Calcutta.

ఆ దగ్గును, శ్వాసమును
మాన్పుకొనుడు

చీకాకు గల్గించు దగ్గులు, శ్వాసములు మీ నిద్రను పోగొట్టి, నుడే, ఊపిరితిత్తుల వ్యాధులకు దించును. అందుచే, క్రిమి సంహారిణి యగు పెప్సు టాబ్లెట్లను వాడి ఆ దగ్గులను, శ్వాసములను పోగొట్టుకొనుడు.

మీ నోటిలో కరిగి గొప్ప ఔషధ సారముగా మారును. అది మీ ఊపిరితిత్తులను, నిశ్వాసముతో ఊపిరితిత్తులలోనికి పోవును. ఈవిధముగా పెప్సు, గొంతు, రొమ్ము జబ్బులను పోగొట్టి, మంటను తగ్గించి, దగ్గులకు, శ్వాసములకు, రొమ్ము పడిశమునకు, ఇన్ ఫ్లుయంజాలకు, అమోఘమైన నివారిణి యనిరూపించుచేయును. పెప్సు గాజు సీసాలలో ప్యాకింగుచేయబడి, సీలు చేయబడును. కాబట్టి స్ట్రాంగు, ఉపయోగించు విధానము కూడ పంపబడును.

ఏజెంట్లు:
దాదా అండు కో., పి. టి. మద్రాసు
పెప్సు వాడుడు.

PEPS
విషనివారకము ఆఘ్రాణనులిక

ఏడురోజులలో ఆశ్చర్యకరంగా నవయౌవనం ప్రాప్తిస్తుంది. అయితే యీ ఏడు రోజులలోను అతిజాగ్రతగా నిగ్రహంతో వుండకపోతే, మందులోని మహిమ వ్యర్థం కాకుండ. మొదటిరోజునే మీకు అద్భుతఫలితం కనిపిస్తుంది. మీరు దాన్ని భద్రపరుచుకుంటే, కొన్ని సంవత్సరాలవరకు యౌవనోత్సాహాలలో ఏలోపమూ కలగదు. ఇవి రెండు మందులు. వీటికి "రిజువైన్" అని పేరు. మందు మొదటి మోతాదే అద్భుతంగా పనిచేసి, సంపూర్ణమైన మార్పుకలుగుతున్నదా అనిపిస్తుంది.

మొదటిరోజునుంచే, యీ ఔషధగుణం ఆశ్చర్యకరంగా పొందుతారు. ఎర్రని, స్వచ్ఛమైన రక్తం శరీరమంతటా ప్రవహించి, నూతనోత్సాహం, బలం కలుగుతవి. ఈ ఔషధం ఆరోగ్యవంతులుసేవిస్తే, చిరకాలం తమయౌవనం నిలుపుకోగలుగుతారు

పూరాకోర్సుకు మందు వెల రు. 5. పోస్టేజి 11 అణాలు అదనం.

ఈమందు ఆత్మనిగ్రహం సంపూర్ణంగా పాటిస్తామని వాగ్దానం చేసినవారికే పంపబడుతుంది. వివరములకు,

AKSIRI DAWAKHANA, (A. M.)
Kalan Mahal P. B. 41, DELHI.

గర్భనాల్
(రిజిస్టర్డు)
గర్భాశయసంబంధమైన వ్యాధులకు శ్రేష్ఠమైన చికిత్స
మధ్యరాష్ట్రములనుండి ఒక స్త్రీ వ్రాసినది:—
"మీ మందు నాకు చాలా మంచి గుణమిచ్చినది. పెన్నుపోటు, పొత్తికడుపు నొప్పితో యెంతో బాధపడి, యింతవరకు యింగ్లీషు మందులు వాడుతున్నాను. కాని ప్రయోజనము కలగలేదు. నా స్నేహితురాలొకరు యీ మందును సిఫార్సుచేసినది. దీనిని సేవించిన తరువాత యిపుడు స్వస్థత పొందినాను. నేను యీ మందు కొంతమంది నా స్నేహితురాండ్రకు యిక్కడ సిఫారసు చేస్తున్నాను.
పేరొందిన కెమిస్టు లందరివద్ద దొరకును.
తయారు చేసినది:— THE VIJAYA PHARMACY.
TRICHUR. (Cochin State)

గిల్బర్ట్సు
అతిమూత్ర
నివారిణి
ప్రపంచ ప్రసిద్ధిజెందిన "Gilbert's Diabetes Cure" (గిల్బర్ట్సు డయబెటిస్ క్యూర్) యిపుడు యిండియాలో దొరకును. అతిమూత్రవ్యాధికి యిది సిద్ధౌషధమని గొప్ప వైద్య శాస్త్రవేత్తలు అంగీకరించియున్నారు. మూత్రములో చక్కెరను కేరనీయక జబ్బు యెంత కఠినమైనదైనా, వెంటనే గుణపరచును. ఇపుడే ఆర్డరియ్యండి. ఇండియా అంతటను అమ్మబడును.
ఏజెంట్లు: అప్పా అండ్ కో., 286, చైనాబజారు రోడ్, మదరాసు.

వార్తావళి

తూర్పుగోదావరిజిల్లా రేనర్లపేట ప్రజాసంఘ సర్వసభ్య సమావేశం 10-వ తేదీన జరిగింది. పచ్చిపాల రామస్వామి గారిని అధ్యక్షులుగాను, కొండ్రుగుట్టి అప్పారావుగారిని ప్రధానకార్యదర్శిగాను పాపారావు, గురువులు, వీరాస్వామి గార్లను సహాయ కార్యదర్శులుగాను ఎన్నుకున్నారు.

* * *

ఆంధ్రరాష్ట్ర చేనేత పారిశ్రామిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు పుత్సల సత్యనారాయణ, కడుపు రాములు గారలు డిసెంబరు 20-న, మంగళగిరి, 21-న పేటపాలెం, 22 దేవాంగపేట, 24-న చీరాలలో పర్యటిస్తారు.

* * *

విద్యార్థి ఫెడరేషన్, విద్యార్థి కాంగ్రెసు, ముస్లిం విద్యార్థి ఫెడరేషన్ సంఘాలయాజమాన్యాన పామర్రులో ఈ 10-వ తేదీన 'డిటెన్షన్' వ్యతిరేకదినం జరిగింది. విద్యార్థులను డిటెయిన్ చేసినందున కలిగే నష్టాలను సభలో విపులంగా ఉపన్యసించారు.

* * *

కృష్ణాజిల్లా గొడవర్రుగ్రామంలో వై. నరసింహారావుగారి అధ్యక్షతన ఈ 8-వ తేదీ యువజన కాంగ్రెస్ బహిరంగసభ జరిగింది. కృష్ణాజిల్లా యువజనకాంగ్రెస్ అధ్యక్షులు నుత్తా రాజారావుగారు రాజకీయపరిస్థితిని గురించి ఉపన్యసించారు.

* * *

ఏలూరు సర్దార్ శిబిర నిర్వహణకు కమ్ముల్ల మాణిక్యాలరావుగారిని అధ్యక్షులుగను, మోర జనార్దనరావుగారిని ఉపాధ్యక్షులుగను, మాలె వెంకటనారాయణగారిని కార్యదర్శిగాను, ప్రత్యేకవర్గాన్ని 9-వ తేదీన ఎన్నుకున్నారు.

* * *

నన్నారావుపేట స్థానిక ధన్వంతరీ వైద్యమండలి అధ్యక్షుడు విరకొండ రంగాచార్యులుగారి సప్తితూర్తి సందర్భంలో గతవారం వారు ఒక ధర్మఆయుర్వేద వైద్యశాలను స్థాపించారు. పురప్రాలక సంఘాధ్యక్షులు నాగసరపు కృష్ణగారు దానికి ప్రారంభోత్సవం జరిపారు.

* * *

ధన్వంతరిజయంత్యుత్సవములు జరిగినవి. నందికొట్కూరు తాలూకా కాంగ్రెస్ కమిటీ ప్రధానకార్యదర్శి ఆర్. సూర్యనారాయణగారు ఆత్మహారు డివిజన్ గుద్యాలలో బహిరంగసభ జరిపి కాంగ్రెస్ ప్రచారం చేశారు. పెసలనాగిరెడ్డిగారు అధ్యక్షతవహించారు.

* * *

గత వారం రోజుల నుంచీ రాజమండ్రిలో పంచదార కరువు ఏర్పడి, ప్రజలు, కాఫీహోటళ్ళ వారు చాలా అవస్థపడుతున్నారు. త్వరలోనే పంచదార రేషనింగ్ అమలు జరుగుతుందని తెలుస్తున్నది. (స్వ. వి.)

* * *

రాజమండ్రిలో అసిస్టెంట్ బ్రిడ్జి ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న బాణ్జీనాయుడుగారు బదిలీ అయిపోతున్న సందర్భములో వారి గౌరవార్థం యస్. రామచంద్రన్, డా॥ యం. యస్. ప్రకాశరావుగారలు విందుచేశారు. (స్వ. వి)

* * *

గుడివాడ బ్రాంచిపోస్టుమెన్స్‌యూనియన్ సభ పెనుగ్రామంలో యం. శేషగిరిరావుగారి అధ్యక్షతకింద జరిగింది. పోస్టుమెన్స్‌కు రివైజ్డు స్కేలు, ఇంటి అద్దెల విషయమై త్వరలో చర్యతీసుకోవలసిందని సెంట్రల్ యూనియన్‌ను కోరుతూ తీర్మానించారు.

* * *

గతరాత్రి గుడివాడ గౌరీశంకరహోటలులో ట్రూప్స్ ఎమినిటిఫండ్ నిమిత్తం ఏలూరు ప్రభాతథియేటర్స్ కంపెనీవారు "పాండవోద్యోగ విజయాలు" నాటకం ప్రదర్శించి దాదాపు 24 వేల రూపాయలు వసూలుచేశారు.

* * *

మలయాలోని భారతీయుల సహాయార్థమై ఒంగోలు తాలూకా కొత్తపట్నం మానవసేవాసంఘంవారు ఈ నెల 9 వతేదీ మొదలుకొని వస్త్రాలు పోగుచేస్తున్నారు.

* * *

బెజవాడలో ఆంధ్రరాష్ట్ర హిందీప్రచారసంఘం తరపున 'సభాయశాల' అనే నాటకం ప్రదర్శింపబడింది. మైనేపల్లి వెంకటశాస్త్రిగారు కవికుడు పాత్రధారణం చేశారు.

* * *

పూనాలో ఏ. బాలకృష్ణభాగవతార్ గారూ, పొక్కునూరి సత్యనారాయణగారున్నూ హరికథలు చెప్పారు. సన్మానింపబడినారు.

* * *

ఈతముక్కలలో గ్రామ చేనేత పారిశ్రామికసంఘసభ ఈ 10 వ జరిగింది. మునగాల నారాయణయ్య, మునగాల వెంకటనరసింహం, గాలి నాగేంద్రము, అడిగోపుల జాలయ్యగార్లు రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్‌కే విజయం చేకూర్చాలని చెప్పారు.

కృష్ణాజిల్లా తుపాను నివారణ సంఘ సభ

తాలూకాలవారీగా ధనసహాయం

గుడివాడ, నవంబరు 18: గొట్టిపాటి బ్రహ్మయ్యగారి అధ్యక్షతన కృష్ణాజిల్లా తుపాను నివారణ సంఘం నిన్న ఇక్కడ సమావేశమైంది. బందరు తాలూకాకు రు 1800 లు, గుడివాడ తాలూకాకు రు 1600 లు, గుడివాడ పట్టణానికి రు 300 లు, దివి తాలూకాకు రు 5000 లు పంచిపెట్టటానికి తీర్మానించారు. సముద్రప్రాంతంలో ఉన్న ఉప్పుటేరు మున్నగు గ్రామాదులకు ఎక్కువ సహాయం చెయ్యటానికీ, నష్టపడిన గ్రామాదులకు పాతిక రూపాయల దగ్గరనుంచి నూటయాభై దాకా యివ్వడానికీ తీర్మానించారు. తాలూకాలవారీగా కమిటీలను నిర్ణయించి, వాటిద్వారా పైకం పంచిపెట్టడానికి తీర్మానించారు. దివి తాలూకాకు జి. బ్రహ్మయ్యగారు అధ్యక్షులు, ఏ. నాగేశ్వరరావుగారు కార్యదర్శి. కైకలూరు తాలూకా కే. ఎల్. నరసింహారావుగారు (అ). వై. సుబ్రహ్మణ్యంగారు (కా). గుడివాడ తాలూకా పి. వి. సుబ్బారావు రెడ్డిగారు (అ) టి. బసవయ్యగారు (కా) గుడివాడ టౌన్ పి. సత్యనారాయణరావుగారు (అ). జి. వి. సప్తగారు (కా). బందరు తాలూకా డి. నాగేశ్వరరావుగారు (అ) డా॥ ఏ. అచ్యుతరామయ్యగారు (కా). యింకా సభ్యులను కోఆప్టు చేసుకోటానికి ఆయాకమిటీలకు అధికారం ఇచ్చారు.

నాగార్జునశిల్పపీఠం విద్యార్థుల సందర్శనం

బెజవాడ, డిసెంబరు 14: బెజవాడ కాలేజీ విద్యార్థులూ, విద్యార్థినులూ కొందరు ఉపాధ్యాయులూ తుర్లపాటి వెంకటేశ్వరరావు (బారిస్టర్) పాటిబండ అప్పారావు, డాక్టర్ చాగంటి సూర్యనారాయణగారు మున్నగువారు ఈ 7 న మూచెర్లపెల్లి నాగార్జున శిల్పవిద్యాపీఠాన్ని సందర్శించారు. నాగార్జునకొండకు వెళ్లి వచ్చారు. కాలేజీ ప్రిన్సిపాల్ పి. శ్రీనివాసా చార్యులుగారు శిల్పవిన్యాసాలను ఎరుక పరచారు. స్వ. వి.

సానుభూతి సూచన

బందరు, డిసెంబరు 14: కె. వి. రమణయ్యనాయుడుగారి అధ్యక్షతనపురపాలకసంఘమువారు నిన్న సమావేశమైనారు. పది సంవత్సరాలకు పైగా కౌన్సిలరుగా పనిచేసి, ఈ 4 న మరణించిన కీ॥ శే॥ పెదసింగు వెంకటరమణయ్యగారి మరణానికి చింతిస్తూ, వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. వారి గౌరవార్థం కౌన్సిలు మీటింగును వాయిదా వేశారు.

కీ॥ శే॥ మోతే గంగరాజు

మున్సిపాలిటీ సానుభూతి

ఏలూరు, డిసెంబరు 14: దివాన్ బహదూర్ మోతే గంగరాజుగారి మరణపట్ల సంతాప సూచకంగా ఈరోజు సాయంకాలం జరిగిన పురపాలకసంఘ సమావేశం 5 నిమిషాలు వాయిదా వేయబడింది. తర్వాత సానుభూతి తీర్మానం చేశారు.

మొన్న బుధవారం జరిగిన పశ్చిమగోదావరి జిల్లాబోర్డు సమావేశంలోనూ, మంగళవారంనాడు జరిగిన న్యాయవాదసంఘ సమావేశంలోనూకూడా సానుభూతి తీర్మానాలు చేశారు. స్థానిక కౌన్సిలర్ టన్ సభలో మొన్న మంగళవారంనాడు ఈదర వెంకట్రావుగారి అధ్యక్షతన సభ జరిపి సంతాపాన్ని ప్రకటించారు. పలువురు సభ్యులు ఉపన్యసించారు.

వ్యవసాయశాఖ డైరెక్టర్ వద్దకు రాయబారం

మద్రాసు, డిసెంబరు 13: మాడభూషి భావనాచార్యులు, సీతారామశాస్త్రిగారలు ఈరోజు మద్రాసురాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టరువద్దకు రాయబారం వెళ్లి తుపానువల్ల ఇటీవల నష్టపడిన రైతులకు జమీందార్లు శిస్తు రెమిషన్లు ఇవ్వకపోవడమేగాక మరుసటి సంవత్సరానికి వాయిదా వేయడానికి కూడా నిరాకరించి వసూలు చేస్తున్నారనీ, పంటలు పాడైపోయినందున రైతులకు మంచి విత్తనాలు లేవనీ, ఇతరుల భూములను కౌలుకు తీసుకొని సేద్యం చేస్తున్న కౌలుదార్లకు వరి, మిర్చివిత్తనాలు 1946 ఏప్రిల్ లోగానే ఇవ్వడం అవసరమనీ తెలియజేశారు. 1945 లో ఇచ్చిన తకావీ అప్పులను 1946 లో గాక 1947 లో వసూలు చెయ్యాలనీ, బండికట్లు, ఇరుసులు సరిగా పంపకం కావడంలేదనీ, కూడా చెప్పారు. పిఠాపురం తాలూకా గొల్లప్రోలు, చేబ్రోలు వగైరా మెట్టప్రాంతపు రైతులకు బండిపట్టాలు, ఇరుసులు వెంటనే సప్లయి చేయించాలని కోరారు.

సపరణ

ఈ నెల 14 వ తేదీ ఆంధ్రపత్రికలో 'అగ్నిదాహం' అనే శీర్షికను గుడ్లవల్లేరులో 2 వందలయిళ్లు కాలినట్లు పొరపాటు నపడింది '20' ఇళ్లు కాలినవి.

పార్లమెంటరీ బోర్డు: ఎన్నికల అభ్యర్థులు

ప్రకాశంగారికి కాంగ్రెస్ ప్రచారకుల లేఖ

రాజమండ్రి, డిసెంబరు 16: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు టంగుటూరు ప్రకాశంపంతులుగారికి కొంతమంది కాంగ్రెస్ ప్రచారకులు ఈరోజు ఈ కింది లేఖను అందజేశారు: "రాష్ట్ర పార్లమెంటరీ బోర్డుకు ఎన్నుకునే సభ్యులు ఏకాసన సభకూ పోటీచేసేవారై వుండకూడదు. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, కార్యదర్శి, సెంట్రల్ పార్లమెంటరీబోర్డుకు చెందిన ఆయా రాష్ట్రాలసభ్యులు మాత్రం రాష్ట్ర పార్లమెంటరీ బోర్డులో ఎక్స్-అఫీషియో మెంబర్లుగా ఉండవచ్చు. రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గసమావేశం డిసెంబరు 19 తే జరిగినప్పుడు ఈలేఖను గురించి మీగతా సభ్యులతో చర్చించవలసిందని కోరుతున్నాము."

రాష్ట్ర పార్లమెంటరీ బోర్డు విస్తరణ రేపు జరిగే కాంగ్రెస్ కార్యవర్గ సభ ఎజెండాలో ఒక అంశమై వున్నది.

వసతి భోజన సౌకర్యాలు

రాజమండ్రి పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావుగారు ఈవిధంగా ప్రకటిస్తున్నారు: "రేపు 19-వ తేదీన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి హాజరవుతున్నవారికి నాళంవారి సత్రంలో వసతి భోజనసౌకర్యాలు ఏర్పాటు చేయడమైనది." (స్వ. వి)

బొబ్బిలి జస్టిస్ ప్రముఖుడు కాంగ్రెస్‌లో చేరాడు

బొబ్బిలి, డిసెంబరు 17: జస్టిస్ పక్ష ప్రముఖ సభ్యుడు, జిల్లాబోర్డు మాజీ అధ్యక్షుడు అయిన సి. ఎస్. రంగనాయకులు (బి. ఏ. బి. ఎల్.) గారు కాంగ్రెస్‌లో చేరి ప్రమాణపత్రంపై సంతకం చేశారని బొబ్బిలి కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి కే. సీతారామస్వామిగారు తెలియజేస్తున్నారు

కమ్యూనిస్టు పార్టీనుంచి 5 గురు సభ్యుల రాజీనామా

పొట్టిపాడు, డిసెంబరు 13: పెన్మెత్స వెంకటసీతారామరాజు, పెన్మెత్స రామకృష్ణరాజు, నడింపల్లి నృసింహరాజు, శ్రీమతి అల్లూరి అన్నపూర్ణదేవి, ఉద్దరాజు బంగారయ్యగారలు కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వానికు రాజీనామా ఇచ్చారు. జాతీయ సంస్థ అయిన కాంగ్రెసును బలహీనపర్చి విమర్శించరాదని అభిప్రాయపడుతున్నారు.

కాంగ్రెస్ సభ్యత్వపు గడువు

బెజవాడ, డిసెం 15: కాకాని వెంకటరత్నంగారు ఈ క్రింది విధంగా ప్రకటిస్తున్నారు: "కాంగ్రెస్ సభ్యులను ఈ నెల 19 వ తేదీ వరకు చేర్పించ వచ్చునని నేను సలహాఇచ్చినట్లు కొన్ని తాలూకాలలో వదంతులు ప్రచార మవుతున్నవని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శిగారు నాతో అన్నారు. ఈ వదంతులు కేవలం నిరాధారమైనవి. కాంగ్రెస్ సభ్యులను చేర్పించడానికి గడువు డిసెంబరు 15-వరకే తర్వాత చేర్పించడానికి వీల్లేదు."

సభలు

ప. గో. మండలికోపాధ్యాయ పండిత పరిషత్తు వార్షికోత్సవం ఈ 23 న భీమవరంలో జరుగుతుందని కలిదిండి బంగారు రాజుగారు తెలుపుతున్నారు.



ఇది ప్రకటన మాత్రమే. ప్రాస్పెక్టసు కాదు
ఫైర్ల అమ్మకము
ది యిండియన్ క్లాక్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, లిమిటెడ్.
జంషెడ్‌పూర్ & సుందర్‌నగర్ (Via) తాతానగర్.

అనుమతిపొందిన మూలధనము	రు.	5,00,000-0-0
చందాచేసిన మూలధనము	రు.	2,26,000-0-0
చెల్లించిన మూలధనము (31-3-45)	రు.	2,09,772-8-0

షేరు 1 కి రు 100/-ల వంతున సుమారు 1000, 5% క్యుములేటివు ప్రిఫరెన్సుషేర్లు 31 డిశంబరు 1945 వరకు సరికిసరి విలువకు దొరకును. తరువాతయేదైన షేర్లు మిగిలివున్నయెడల ముగింపుతేదీ 15 జనవరి 1946 వరకు రు 100/-లు విలువగల షేరు 1 కి రు 110/-ల వంతున ప్రీమియముకు అమ్మబడును.

దరఖాస్తుతో సహా షేరుధనము పూర్తిగా చెల్లించవలెను.

చెల్లించబడిన షేర్లకు, ప్రస్తుతం ఆర్థికసంవత్సరమునకు గూడ డివిడెండు పొందుటకు హక్కు కలిగివుండును.

పూర్తివివరములకు:
మేనేజింగు యేజంట్లు,
మెసర్సు, సుందర్‌దాస్ అండ్ సన్సు లిమిటెడ్.,
సుందర్‌నగర్ పోస్టాఫీసు (Via) తాతానగర్, బి. ఎన్. ఆర్.
షేర్ డీలర్సు, యేజంట్లు షరతులకు వ్రాయుడు.

దరఖాస్తు ఫారము

మేనేజింగు యేజంట్లకు:
యిండియన్ క్లాక్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, లిమిటెడ్.
పోస్టాఫీసు సుందర్‌నగర్: (Via) తాతానగర్.

అయ్యా! మై కంపెనీలో షేరు 1 కి రు 100/-ల వంతున.....5% క్యుములేటివు ప్రిఫరెన్సుషేర్లకు రు 1/-ప్రవేశరుసుముతో సహా రు.....లకు యిందుతో మణియార్డరు (డ్రాఫ్టు) చెక్కుద్వారా పంపుచున్నాను. సదరు షేర్లను నాకు అలాటుచేయవలసినదిగా కోరుచున్నాను. కంపెనీ మెమోరాండం, ఆర్టికిల్సు ఆఫ్ అసోసియేషన్‌కు లోబడి, నేను దరఖాస్తుచేసినన్ని షేర్లుగాని, లేదా అంతకు తక్కువగాని, నాకు అలాటుచేసిన షేర్లు యింయమూలంగా అంగీకరించుచున్నాను.
సంతకము.....
పూర్తిపేరు.....
అడ్రెసు.....
వృత్తి.....తేదీ.....
మరా:—ప్రస్తుతపు షేరుహోల్డర్లు ప్రవేశరుసుము చెల్లించనక్కరలేదు.

గడియారములు, సుందర్ గ్రామోఫోన్‌రూదులు, సుందర్ పేపర్‌క్లిప్పులు, సుందర్ పేపర్‌పిన్నులు మొదలైన యిండియన్ క్లాక్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్ యొక్క ప్రాడక్టులు యిండియా అంతటను కంపెనీ అధికారము పొందిన డీలర్ల వద్ద దొరకును. ప్రాతినిధ్యములేని తావులలో యేజన్సీకు డీలర్లు దినువ అడ్రసుకు వ్రాసుకొనవచ్చును.

సేల్సు మేనేజరు:
యిండియన్ క్లాక్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, లిమిటెడ్.
పోస్టాఫీసు సుందర్‌నగర్, (Via) తాతానగర్, బి. ఎన్. ఆర్.

ప్రజలకు తెలియుటకుగాను ఒక సంగతి చెప్పవలసియున్నది. ఇంతవరకు అన్నివిషయములలో యీకంపెనీవారు సాధించిన ఫలితములనుబట్టి, యుద్ధానంతర పునర్నిర్మాణ సంవత్సరములలో సత్యరాభివృద్ధికి మంచి భవిష్యత్తుకలదు. ఈ పరిశ్రమకు అవసరమైన రక్షణయొసటకు కంపెనీ మేనేజింగు యేజంట్లు యిదివరకే కేంద్రప్రభుత్వమువారిని కోరియున్నారు. ఈపనికిగాను యిటీవల యేర్పాటుచేయబడిన టారిఫ్‌బోర్డువారు అనకూలముగా తీర్మానించెదరని డైరెక్టర్లు అపేక్షించుచున్నారు.


డా॥ రాజేంద్రప్రసాద్

డా॥ రాజేంద్రప్రసాద్ ప్రశంస

28-10-45 తేదీన యిండియన్ క్లాక్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ ఫ్యాక్టరీ తాలూకు నూతన భవనమును సందర్శించిన సందర్భమున, సుందర్‌నగర్‌లో సమావేశమైన సుప్రసిద్ధుల సభలో పురస్కరించియు యిట్లు తెలిపిరి.

"1942 లో మొట్టమొదట నేను యిండియన్ క్లాక్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్. వగ్గు-సాపును దర్శించినపుడు అది జంషెడ్‌పూరులో చిన్న డిల్లింగు నందు నెలకొల్పబడియుండెను. అపుడు గడియారములలోని వివిధభాగములు తయారుచేసే పూర్వ పనులను చూచి మిక్కిలి సంతోషపడితిని. ఇంతవరకు కేవలము విదేశములపై ఆధారపడియున్నాము. మన దేశములోనే తయారయిన స్వదేశి గడియారములు యిపుడు దొరకుచున్నవి. ఇది సంతోషకరమైన విషయము. కంపెనీ మేనేజింగు డైరెక్టరు, శ్రీ సుందర్‌దాస్ గారి వుత్సాహము, పట్టుదలకు అచ్చెరు పొందితిని. చివరకు యీ పరిశ్రమ జయప్రదముగా కొనసాగగలదని అప్పటికప్పుడే అభిప్రాయపడితిని. ఇంత శీఘ్రకాలములో కంపెనీ అభివృద్ధి తన్ధితికి వచ్చినదని తెలిసికొనుటకు యెంతో సంతసించుచున్నాను. ఈ కంపెనీ కిపుడు, యిండియా అంతటను అనేకమంది అధికారము పొందిన డీలర్లు, విశాలమైన స్వంత ఫ్యాక్టరీ బిల్డింగులు, పవర్ ప్లాంటులు, క్రొత్త మెషినరీ, సిబ్బంది నివాసములకు, వైద్యశాలకు, స్కూలుకు, పాపులకు, గృహపరిశ్రమలు మొదలైనవాటికి చక్కగా యేర్పాటుచేయబడిన స్కీములు కలవు. ఇందుకుగాను జైబాసా-రాంచిరోడుమీద, తాతానగర్ రైల్వేస్టేషన్‌కు సుమారు రెండుమైళ్ల దూరమున, ధాల్భంగాజా యెస్టేటునుంచి సుమారు అయిదువందల బిగాలభూమి సేకరింపబడినది.

ఈ జాతీయపరిశ్రమకు ప్రభుత్వోద్యోగులనుండియు, పెసర్స్ టాటాస్ అండ్ సైర్ ప్రాడక్ట్స్ మొదలైన ముఖ్య పారిశ్రామిక సంస్థలనుండియు, అవసరమైన సహాయము లభించుచున్నదని తెలిసికొనుట ముదావహము. ప్రజలందరూ యీ కంపెనీకి అన్నివిధముల ప్రోత్సాహము, ఆదరణ లభించగలదని ఆశించుచున్నాను."

ది యిండియన్ క్లాక్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, లి॥

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

రాబోవు క్రిస్టమస్, క్రొత్తసంవత్సర శెలవలలో యేవిధమైన కన్సెషన్ యిచ్చుటకు వీలుపడదని తెలుపుటకు కంపెనీవారు చింతించుచున్నారు. అదనముగా స్థలసౌకర్యము గూడ కలుగజేయుటకు సాధ్యపడదు.

టెలిగ్రాం: "సాంతా" Telegram : "Santha" Trichinopoly

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు నం. 61228 — రిజిస్టర్డు నం. 61228

రాయల్ స్టార్ వజ్రములు

గ్యారంటీ పాను గెట్టిడిమ్మిలో తయారుచేయబడిన రాళ్లుపెట్టిన నగలు మావద్ద చిక్కును.

బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్హులు నాయుడు, షరాపు వ్యాపారం, పెద్దబజారు, తిరుచినాపల్లి.

ప్రతిమాట్లు

5,00,000 కండెలు — గట్టిదనమునకు, నమ్మకమునకు యెక్కువ పరీక్ష — **80** నెంబరు వరకు.

చేయబడి మదుర మిల్సు నూళ్లు వాటి నాణ్యతవలన శ్రేష్ఠమైన విగా రుజువుచేయబడినవి.

మదురమిల్సు కంపెనీ లిమిటెడ్.

మిల్లులు

మధుర, ట్యూటికొరిన్, అంబాసముద్రము

మేము సప్లయి చేయునవి

నేత, అల్లిక ఫ్యాక్టరీలకు అన్నిరకముల గ్రే యారన్సు.

మేము నేత నేయము.

మా ప్రత్యేకతలు:

ఒంటినూలు - జంట నూళ్లు - చీజ్ యారన్సు
పడుగునూలు - కోన్‌యారన్ - కార్డుయారన్
కోంబ్డుయారన్సు - వగైరా.

మేనేజర్సు:

మెసర్సు ఏ. అండ్ ఎఫ్. హార్వే లిమిటెడ్, మధుర.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

నోటీసు

యుద్ధముల్ల, పెక్కు స్టేషనులవద్ద కొన్ని బ్రేయినులు నిలవడము ఆపివేయవలసివచ్చెను. 1946 జనవరి 1 వ తేదీనుండి దిసవ తెలిపిన బ్రేయినులు ఆయాస్టేషనులవద్ద తిరిగి అగునని తెలియజేయుటకు రైల్వేవారు సంతసించుచున్నారు.

బ్రేయిన్ నెంబరు	బ్రేయినులు ఆగు స్టేషనులు
బ్రాడ్ గేజి	
20 నెంబరూరు - మద్రాసు ప్యాసెంజరు	కొత్తండపట్టి, విన్నమంగలం, విరించిపురం, లట్టేరి, ముసునూరు, టంగుటూరు, వేటపాలెం, స్టూవార్టుపురం, నాయుడుపేట, పోలిరెడ్డిపాలెం, జంపని, పెనుమర్రు, పల్లికోన, పేంద్ర, పెన్నాడ అగ్రహారం
31 మద్రాస్ - వాల్తేరు ప్యాసెంజరు	
9 మద్రాసు - కుర్దారోడ్ ప్యాసెంజరు	
2 కలకత్తా - మద్రాసు మెయిలు	
10 వాల్తేరు - మద్రాసు ప్యాసెంజరు	
380 తెనాలి - రేపల్లి మిక్సెడ్	నంబూరు, మంగళగిరి, తాడేపల్లి, తాడేపల్లి, నంబూరు, మోటూరు, పల్లెవాడ, పల్లెవాడ, మోటూరు, యెల్లకరు, కొండగుంట
370 నిడదవోలు - నరసాపూర్ మిక్సెడ్	
మీటరు గేజి	
44 నరసారావుపేట - మచిలీపట్నం ప్యాసెంజరు	
43 బెజవాడ - నరసారావుపేట ప్యాసెంజరు	
154 గుడివాడ - భీమవరం మిక్సెడ్	
151 భీమవరం - గుడివాడ మిక్సెడ్	
82 ప్యాసెంజరు కాట్పాడి - గూడూరు	

పరిస్థితులు అనుమతించిన వెంటనే మిగతా సౌకర్యములుగూడ చేకూర్చబడును.

"ఆంధ్రుల రేడియో స్టేషన్‌ను కాకినాడలో ఏర్పరచాలి"

సర్ ప్రాతీగారికి కాకినాడపౌరుల విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, డిసెంబరు 14: మద్రాసు గవర్నరు ఆడ్వైజరు సర్ డి. నార్మన్ ప్రాతీ గారు ఇక్కడికి నిన్నవచ్చారు. శ్రీ పాచరామయ్య (మ్యునిసిపల్ వైర్మన్) రివరెండు గార్డన్, బులుసు బుచ్చి సర్వారాయుడు (జిల్లాబోర్డు ప్రెసిడెంటు) కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి నాయుడుగారలు మున్నగువారితో సంభాషించారు. ఇవాళ ఉదయం తుపానుదెబ్బతిన్న ప్రదేశాలను చూచారు. మధ్యాహ్నం మ్యునిసిపల్ ఆఫీసుకు చేరారు. అక్కడ సభజరిగింది. మ్యునిసిపాలిటీ తరపున వైర్మన్ రామయ్యగారు సన్మానపత్రం సమర్పించారు. అందులో "కాకినాడలోని రోడ్లు మిలిటరీవే ఆక్రమింపబడి ధ్వంసమైనవి. గవర్నమెంటువారి రీస్థితిని గమనించి రోడ్లమరమ్మత్తుకు గ్రాంటు నిచ్చారు. యుద్ధము ముగియగానే రోడ్లకు సొమ్ము వ్యయపరచరాదు అని ఉత్తరువు వేశారు. గవర్నమెంటు సొమ్మిస్తే తప్ప రోడ్లు బాగుపడవు. పట్టణంలో జనసంఖ్య 85 వేలకు పైగా ఉంది. 40 వేలమందికి మాత్రమే సరిపడ నీటిసప్లయి నిర్మాణం చేయబడింది. నీరు చాలదు. అభివృద్ధికి ఏర్పాట్లుచేయాలి. డ్రెయినేజి స్కీము తయారై చాలాకాలంఅయింది. యుద్ధానంతర పునర్నిర్మాణ ప్రణాళికలో కాకినాడ వ్యవహారం వెంటనే పూర్తిచేయించాలి. మిలిటరీ ఆక్రమిత ప్రదేశాన్ని పట్నంలో చేర్చటానికి పట్టణాభివృద్ధి చేయడానికి అనుకూలమైన వుత్తరువులు జారీచేయించాలి. దక్షిణ ఇండియాలో మిలిటరీ కాలేజీలు మూడు స్థాపింపబడుతవని ఇండియాకమాండర్ ఇన్‌చీఫ్ ఈ మధ్య అన్నాడు. కాకినాడలో ఒక కాలేజీని పెట్టాలి. బ్రాడ్‌కాస్టింగ్ సెంటరుగా కాకినాడను చేయాలి. మెయిన్ రైల్వేలైను మీదకు కాకినాడవచ్చేట్లుగా చాలాకాలంనుంచీ ప్రజాదోళన జరుగుతూన్నది. రైల్వే యిప్పుడు గవర్నమెంటు హస్తగతమైంది. గనుక మీరు ఇందుకు సహాయపడాలి. కాకినాడ పోర్టు ప్రాచీనమైనదేవు. మైనర్ పోర్టు అభివృద్ధివిషయం యుద్ధానంతర పునర్నిర్మాణ ప్రణాళికకింద సర్కారు ఆలోచనలో ఉన్నది. యీ విషయంలో మీ సహాయ సంపత్తిని కోరుకున్నాను." అని తెలిపారు." సన్మానపత్రానికి సమాధానం చెబుతూ ప్రాతీగారు ఇలాఅన్నారు: రోడ్లవిషయం త్వరలోనే చూడవలసి ఉన్నది. త్వరలోనే మీరు అభివృద్ధిమూడగలరని ఆశిస్తున్నాను. తగిన మంచినీటి సప్లయి లేదన్నట్లు తెలుసుకొన్నాను. ఇది ముఖ్యమైన విషయం. అనేక పట్టణాలలో ఈ సరుపాయం కావలసి ఉన్నది. యిందుకొక స్కీం జాబితా తయారుచేయబడి ఉంది. కాకినాడకు మంచినీటి సరుపాయాభివృద్ధికి వెంటనే చూస్తాను. డ్రెయినేజి విషయంలో సాధ్యమైనంత త్వరలో పని పూర్తిచేయించ ప్రయత్నిస్తాను. మిలిటరీ ఆక్రమిత భాగాలను మ్యునిసిపాలిటీలో చేర్చటం చాలా ప్రయోజనకరం ఐనసంగతి.

ఈ విషయం త్వరలోనే చూడబడుతుందని ఆశిస్తాను. దక్షిణదేశంలో మిలిటరీకాలేజీ ఒక్కటే పెడతారని నానమ్మకం. ఈ విషయం పునర్విచారణకు వచ్చినప్పుడు కాకినాడలో కాలేజీ పెట్టడాన్ని గురించి నే చెప్పగలిగింది చెప్తాను. ఆంధ్రదేశమునకు రేడియో బ్రాడ్‌కాస్టింగ్ సౌకర్యాలు చాలినన్నిలేవని నేను గుర్తించాను. కాకినాడ బ్రాడ్‌కాస్టింగ్ కేంద్రంచేయదగును అని ఆశిస్తాను. మైనర్ పోర్టు అభివృద్ధికి 3 కోట్లు ఏర్పాటుచేయబడి ఉంది. యుద్ధానంతర పునర్నిర్మాణ స్కీములో కాకినాడలేవు తప్పక అభివృద్ధికాగలదు అని చెప్పారు.

జిల్లా కలెక్టరు ఆఫీసులో జిల్లా యుద్ధ సంఘసభ జరిగింది. ప్రాతీగారికి స్వాగత పత్రం సమర్పింపబడింది. కౌన్సిలు సీతారామయ్యగారు స్వాగత పత్రాన్ని సమర్పించారు. స్వాగత పత్రానికి సమాధానం చెప్తూ ప్రాతీగారు, విడుదలకాబడిన సైనికులకు తగుపనులు కలగజేయటానికై సర్కారు చేస్తూన్న కృషికి ప్రజలుతోడ్పడాలి అని కోరారు.

పెంకిలపాడు

తూ. గో. జిల్లా ఏజెన్సీ పెంకిలపాడులో ఈ 10 న శిరసంబొజ్జి దొరగారి అధ్యక్షతను సభ జరిగింది. రాజమహేంద్రవరం-భద్రాచలం రెవెన్యూ డివిజనుకుగల సామాన్యనియోజకవర్గానికి రాష్ట్రశాసనసభల రాబోయే ఎన్నికలకు పుసులూరి కోదండరామయ్యగారిని అభ్యర్థిగా నిలపాలని రాష్ట్రకాంగ్రెస్ పార్లమెంటరీబోర్డువారిని కోరుతూ తీర్మానించారు.

శ్రీకాకుళం మున్సిపల్ బడ్జెట్ ఆమోదం

శ్రీకాకుళం, డిసెంబరు 15: బరాటం వెంకటరమణయ్యశెట్టి (వైర్మన్) గారి అధ్యక్షతను నిన్న మ్యునిసిపల్ కౌన్సిలు ప్రత్యేక సమావేశం జరిగింది. హైస్కూలు విద్యార్థులకు సెక్రటేరియట్ కోర్సున్నూ, విద్యార్థినులకు ఎంబ్రాయిడరీ కోర్సు, కుట్టులనూ 1946-47 సం॥లో నేర్పడానికి తీర్మానించారు. యిందు కయ్యే ఖర్చును పూర్తిగ్రాంటుగా యిప్పించాలి అని ప్రభుత్వమువారిని కోరారు. 1945-46 సం॥ రివైజ్‌డు బడ్జెట్‌నూ, 1946-47 సం॥ బడ్జెట్ అంచనానూ కౌన్సిలువారు ఆమోదించారు. 46-47 సం॥ బడ్జెట్‌లో సుమారు 47 వేల లోటు ఉంది. గాంధీపార్కులో సిమెంటు బెంచీలు కట్టించడానికీ, నెహ్రూ చౌకలో గంటస్తంభాన్ని కట్టించడానికీ అయ్యే ఖర్చును విరాళంగా యిస్తామని సవడాం యెస్టేట్ ప్రొప్రయిటర్ కాపవరపు అచ్యుతరావుపంతులుగారు తెలిపినదాన్ని అంగీకరించారు. దీనికి రు 2500 లు అవుతుందని అంచనా కట్టారు. యీమొత్తాన్ని వసూలు చేయమని కమీషనరును కోరారు. (స్వ వి.)

కో ఆపరేటివ్ స్టోర్స్ కొత్త కార్యవర్గం

చీరాల, డిసెంబరు 15: పూటుకూరి ఉపేంద్ర గుప్తగారి అధ్యక్షతను నిన్న విజయ కో ఆపరేటివ్ స్టోర్స్ భాగస్వాముల సభ జరిగింది. పాలకవర్గానికి డైరెక్టరు ఎన్నిక జరిగింది. నూతన గోవిందరాజుల శ్రేష్ఠిగారు అధ్యక్షులు, పూటుకూరి కోటయ్య శ్రేష్ఠిగారు ఉపాధ్యక్షులు, శ్రీమాన్ కె. ఎస్. రాజగోపాలాచార్యులు గారు కార్యదర్శి, పచ్చిపులుసు సుబ్రహ్మణ్యం శ్రేష్ఠి, లేళ్లి వీరభద్రయ్య, కడలి జగ్గారావు, శిఖాకొల్లు చిన వెంకటేశ్వర్లు శ్రేష్ఠిగార్లు సభ్యులు, ఈ పూరి స్టోర్స్ తరపున, గుంటూరు సెంట్రల్ హోల్‌సేల్ కో ఆపరేటివ్ స్టోర్స్ సభలకు ప్రతినిధిగా, పూటుకూరి రాయమ్య శ్రేష్ఠిగారు ఎన్నకోబడ్డారు. (స్వ. వి.)

15 వ వార్షిక గురుపూజా మహోత్సవము

శ్రీ నానర్ మహ్మకు అచల గురుపీఠాధిపతులును నిజగురు సార్వభౌములైన శ్రీమాన్ బద్వేలి కాదర్ మస్తాన్ నిత్యానందస్వానుభవ స్వాములవారి పూజా మహోత్సవము పార్థివనామ సం॥ పుష్య శుద్ధ పంచమికి సరియగు 8-1-46 తేది మంగళవారము ఉదయం 4-30 గంటలకు చిత్తూరుజిల్లా నగరిపోస్టు తలుకపీఠమందు పై స్వాములవారి ప్రశిష్యులగు శ్రీ నిత్యశరీర అచలగురువులగు యం. గోవిందస్వాములవారిచే జరుపబడును.

ఉపాధ్యాయ పండిత పరిషత్తు

పైపరిషత్తు 15 వ వార్షిక మహాసభలు ఈ 25, 26 లలో గుంటూరులో జరుగునని లోగడ ప్రకటించినాము. అనివార్యములైన కారణాలవల్ల మార్పులు జరిగినవి. సభ బాపట్లలో 26, 27 లలో జరుగుతుంది అని కార్యదర్శి జాస్తి వేంకటనరసింహారావుగారు కొల్లూరునుంచి తెలుపుతూన్నారు.

మదరాసు ధరలు

మదరాసు, డిశంబరు 17.

వేరుసెనగ; (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగుల) (కొత్తరకం పెషినవన్ను డిలా-పీసువెం 79-0-0 లోకల్ కలకత్తా రూ. 78-0-0 వేరుసెనగ మూసె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1-కి చెక్కురకం ప్లాంటలేదు ఎక్సుపెల్లర్ (పేల్చుటాక్సుతో సహా) రు. 184 0-0 పెంగాయ మూసె 38 పౌనుగల డబ్బా 1-కి కొబ్బరి కాయలు (ఏలేశ్వరకం) ఆముదము (మిల్ డిలివరి) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులగంది 195-0-0 చక్కెర: కాన్పూరు 50-14-10. 51-9 4

బంగారు: వెండి: వేట్టీనుదాబ్బాన్ 1 గంటకు నవరను 1-కి (చిల్లరధరం) 56 8-0 పెట్టా బంగారు. తులం 81 14-0. పీసువెండి తులము 100-కి (కడి) 136 0 0 తులం వెండి 1-కి 1 6-0

నూలుధరలు

మధురమిల్సు:— 20 నెం. బూడిదరంగు (10 పౌ) రూ. 11-5-0. 40 నెం. బూడిదరంగు (5 పౌ) 17-10-0. 60 నెం. బూడిదరంగు (5 పౌ) 18-12-0. 80 నెం. బూడిదరంగు (5 పౌ) 24-12-0. కోయంబత్తూరు మిల్సు:- నెం. 20 కంబోడియా (10 పౌ) 12-0 6 40 నెం. కామచేస (10 పౌ) 17-10-0. 40 నెం. ఇతరరకాలు (10 పౌ) 17-10-0. 60 నెం. కొత్తారి నెదటరకం (5 పౌ) 18-12-0. 60 నెం. కొత్తరకం (5 పౌ) 18 12-0. 80 నెం. ఇతర రకాలు (5 పౌ) 24-12-0. 100 నెం. ఇతర రకాలు 5 పౌ. రూ. 3½-4 0

మదరాసు రేడియో

డిసెంబరు 19 బుధవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; సా॥ 5-30 జి. వైదిస్వామి (నాగస్వరం) మ॥ 1-0; రా॥ 8-0 వి. వెంకటసుబ్బయ్య గుప్తా. మ॥ 7-40; సా॥ 7-0 రికార్డులు. మ॥ 2-10 సా॥ 6 0 యస్. వి. వింకర్‌రావు మ॥ 2-30; సా॥ 6-40 కే. సత్యరామకృష్ణారెడ్డి (వీణ, గాత్రం) సా॥ 7-39 జంత్రసమ్మేళనం. రా॥ 9-55 నాగార్జునకొండ (నాటిక)

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; సా॥ 7-30 తెలుగులోవార్తలు. సా॥ 6-40 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. సా॥ 7-45 భావిభాగ్యరక్ష - సమష్టి పొదుపు - జే. బ్రహ్మానందచే తెలుగుప్రసంగం.

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0; రా॥ 9-0 టి. గురురాజప్ప (వీడేలు) సా॥ 6-0; 7-15 శారదా అనంతరామన్. రా॥ 8-0 తమిళనాటిక. రా॥ 9-45 యూరోపియన్ సంగీతం రికార్డులు.

జయింపవలసిన క్రొత్త ప్రపంచాలు

మీబిడ్డ మానవ సౌభ్యమునకుగాను క్రొత్త ప్రపంచాలను జయించే శక్తిగల అశోకుడు కావచ్చును. లేదా అక్బరు కావచ్చును. అయితే అతడు తన జీవితములో గొప్పపనులు చేయగలిగేటట్లు మీరు యిప్పుడే తగిన అవకాశములను కల్పించవలెను. ఏమైనప్పటికీ అతడు ఆధునిక విద్యల్ల పొందగలిగే సౌకర్యాలన్నీ మీరు యేర్పరచవలెను. మాయెడ్యుకేషన్ పాలిసీ తీసికొంటే మీ బిడ్డ భవిష్యతు సుస్థిరపడుతుంది.

న్యూ ఏషియాటిక్ ఇన్‌స్యూరెన్సు కంపెనీ, లి॥

జీవితము, అగ్ని, నౌక, ప్రమాదము

హెడ్ ఆఫీసు:

జీవితం: న్యూయేషియాటిక్ బిల్డింగు కనాట్ సర్కస్, న్యూఢిల్లీ.

జనరల్: 8, రాయల్ యెక్ష్చేంజ్‌ప్లేస్ కలకత్తా.

మద్రాసు బ్రాంచి: 289, లింగిచెట్టివీధి. జి. టి. తిరువుసవల్లి ఆఫీసు: వినాయకపురం, తెన్నూరు, కాలికట్: హుజూర్‌రోడు (మలబారు) బెజవాడ: గాంధినగర్.

వివాహం

చీరాల, డిసెంబరు 15: మూనె స్వామి శ్రేష్ఠిగారి కుమారుడు చి॥ ఉమామహేశ్వరరావుకు, నువ్వల చినవెంకటేశ్వర్లు శ్రేష్ఠిగారి కుమార్తె చి॥ సౌ॥ గనలక్ష్మికి నిన్న వివాహం జరిగింది. స్థానిక ప్రజాసంస్థలకు ఉభయులూ విరివిగా విరాళాలు యిచ్చారు. (స్వ. వి.)



సేల్సు డిపో: 158-బి, బ్రాడ్వే, జి.టి. మద్రాస్

అజీర్ణము పొత్తికడుపులో బాధ కలిగించుచున్నదా?

మీరు పరుగెత్తునట్లు చేయుశక్తికి తోడ్పడుటకు విస్మృతమయిన మీ "28" కి తోడ్పడుడు.

మీ జీర్ణంలో సగం పొత్తికడుపులోనే కలుగును: అనగా 28 అడుగులు ప్రేగులలో కలుగును. అందువల్ల అజీర్ణబాధ కలిగినప్పుడు, కడుపులోను, పొత్తికడుపులోను సక్రమచికిత్సకై పాటుబడుడు. మీకు కావలసినది కార్టర్సు లిటిల్ లివర్ మాత్రలు. అవి విస్మృతమైన 28 అడుగుల ప్రేగులకు తోడ్పాటు నొసంగును.

భోజనమునకు ముందు, తరువాత, ఒక కార్టర్సు లిటిల్ లివర్ మాత్ర తీసికోనండి. వాటిని డైరెక్షన్సు ప్రకారం తీసికొనండి. అది మీ కడుపులోను, ప్రేగులలోను, 3 ప్రత్యేకమైన జఠరరసములు సక్రమముగా ప్రవహించుటకు తోడ్పడును. అవి మీరు తినిన అహారము ప్రకృతి సిద్ధముగా జీర్ణమగునట్లు చేయును. ఆపాదశిరోపర్యంతము మీకు కలుగు హాయి దనము మిమ్ములను చూచి చాలమంది అనుభవించెదరు. అయితే మీరు అసలు కార్టర్సు లిటిల్ లివర్ మాత్రలు మీ కెమిస్టునుండి నమ్మకముగా తెచ్చుకొనుడు. IT. TL.

బిడ్డలకు త్వరగా జలుబుచేస్తుంది. మనం అలక్ష్యం చేస్తాం. తగినచికిత్స చేయకపోతే, తనకు తన బిడ్డకు చాల ప్రమాదమని ప్రతితల్లి గ్రహించాలి. టసనాల్ జలుబును పోగొట్టి అంటు జబ్బునుర్నివారించి రుచి గూడ బిడ్డలకు బాగుంటుంది.

TUSSANOL for COUGHS

MARTIN & HARRIS LTD., CALCUTTA



శాకాహారులకు మాంసాహారులకు

హిందూదేశంలో చాల ప్రజలు శాకాహారులు. మాంసము, చేపలవల్ల మాంసాహారులకు లభించే దేహపుష్టికరమగు మాంసకృత్తులు శాకాహారులకు ముఖ్యముగా కావలసినవి. వారి ఆహారమును సమపరచుట సులభసాధ్యమైనపని కాదు. ఈ సందర్భములో వారి తోడ్పాటుకు బటాణిగింజలు అక్కరకు వచ్చును.

ఎందువల్ల ననగా బటాణీలో అనేక యితర ఆహారములకంటె నీరు తక్కువగా వుండును. దానినిండ మాంసకృత్తులు, కార్బోహైడ్రేట్, వలసినంత క్రొవ్వు చిక్కగా కూరుకొనియుండును. అది అంత రుచికరమై పుష్టిదాయకమగు ఆహారము కాబట్టి, మాంసాహారులుగూడ, బటాణీలను విశేషముగా తినెదరు. బటాణీ పెట్లను పెంచుట చాల సులభము. కొంచెము యిసుకకలిసిన బంకమట్టి నేలలోగాని, రేగడభూమిలోగాని పెరుగును. నీళ్లను మాత్రము నిలవవుండనీయగూడదు. యకరమునకు షుమారు 120 మణులు పండించవచ్చును.

దేశ ప్రజల ఆరోగ్యము కొరకు యీ ఆహారమును విస్తారముగా సాగుబడిచేయవలెను. అయితే వాటిని మార్కెటుకు చేర్చుటకు మంచి రోడ్లు లేకపోయినట్లయితే, దానివల్ల వుత్పత్తిదారునికి ప్రయోజనములేదు. కొనుగోలు దారులకు పంట చేరదు.

ఎక్కువరోడ్లు వేయుటకు పేరైన పైరుపంటలు పండియుటకు బర్తాపెల్‌వారిచే ప్రకటింప బడినది.

మంచిరోడ్లు దేశాభ్యుదయమునకు మార్గములు.

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.